సూర్య
నేటి దినపత్రిక
www.suryaa.com
ఆదివారం
26 మే 2024
పేజీలు 8
ప్రకాశం
బాపట్ల


# ఓటమి భయంతో ప్రేరేపిత దాడులు



**మూలగుంటపాడు టిడిపి నేత గిరి వాహన దగ్ధం సిగ్గుచేటు**

**రెచ్చగొట్టే నీచ రాజకీయాలు వైసిపి మానుకోవాలి**


**ఎన్డీయే కూటమి అసెంబ్లీ అభ్యర్థి డాక్టర్ స్వామి**

**నిష్పక్షపాతంగా పోలీసులు విచారణ జరిపి దోషులను శిక్షించాలి**

**టిడిపి రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి దామచర్ల సత్య**

సింగరాయకొండ, మేజర్‌న్యూస్: ఓటమి భయంతో వైసిపి నాయకులు ప్రేరేపిత దాడులకు పాల్పడటం మంచి పద్ధతి కాదని ఎన్డీఏ కూటమి తెలుగుదేశం పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి డాక్టర్ శ్రీ డోలా బాల వీరాంజనేయ స్వామి అన్నారు. మండలంలోని మూలగుంటపాడు గ్రామానికి చెందిన తెలుగుదేశం పార్టీ నేత చిగురుపాటి గిరికి చెందిన వాహనాన్ని పెట్రోల్ పోసి తగలబెట్టిన ఘటన శుక్రవారం అర్ధరాత్రి చోటుచేసుకుంది. వివరాల్లోకి వెళితే... ఇటీవల తెలుగుదేశం పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి డాక్టర్ డోలా శ్రీ బాల వీరాంజనేయ స్వామికి మద్దతుగా చిగురుపాటి గిరి తన ఇంటి సమీపంలో కొంత స్థలాన్ని పార్టీ కార్యాలయం కోసం కేటాయించినతో పాటు ఎమ్మెల్యే, ఎంపీ అభ్యర్థి గెలుపు కోసం కృషి చేశారని స్వామి తెలిపారు. ప్రశాంతమైన కొండపి నియోజకవర్గంలో కార్లు తగలబెట్టడం, ఇళ్లపై దాడులు చేయడం వైసిపి నేతల ప్రేరేపిత దాడులని తెలుగుదేశం పార్టీ భావిస్తుంద న్నారు. కొండపి నియోజకవర్గంలో వైసీపీ నుండి పోటీ చేసిన ఎంపీ ఎమ్మెల్యే అభ్యర్థులు చెవిరెడ్డి భాస్కర్ రెడ్డి, ఆదిమూలపు సురేష్ నేర చరిత్ర కలగడంతో పాటు ప్రేరేపిత దాడులకు ఆద్యం పోయడంలో ముందుంటారు అన్నారు. జరిగిన ఘటనపై జిల్లా ఎస్పీకి ఫిర్యాదు చేశామని, పోలీసులు నిష్పక్షపాతంగా విచారణ జరిపి దోషులను శిక్షించాలని కోరారు. చిగురుపాటి గిరి ఇంటి సమీపంలో మూడు పెట్రోల్ సీసాలు కనుగొన్నట్లు పోలీసులు తెలపడంతో వైసీపీ నేతలు ఉదేశపూర్వకంగానే దాడి చేసినట్లు ప్రజలు అర్థం చేసుకున్నారని స్వామి అన్నారు. చిగురుపాటి గిరి కుటుంబానికి తెలుగుదేశం పార్టీ అండగా నిలుస్తుందని, వారి కుటుంబ సభ్యులు ధైర్యంగా ఉండాలని స్వామి వారికి సూచించారు. దోషులను కఠినంగా శిక్షించే తెలుగుదేశం పార్టీ పోరాటం చేస్తుందని స్వామి అన్నారు. కొండపి నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ శ్రేణులు సమయనం పాటించాలని స్వామి కోరారు.





### దోషులను కఠినంగా శిక్షించాలి: దామచర్ల సత్య

తెలుగుదేశం పార్టీ నేత చిగురుపాటి గిరి వాహనాన్ని దగ్ధం చేసిన నిందితులను కఠినంగా శిక్షించాలని టిడిపి రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి దామచర్ల సత్య అన్నారు. మండలంలోని మూలగుంటపాడు గ్రామానికి చెందిన తెలుగుదేశం పార్టీ నేత చిగురుపాటి గిరి చెందిన వాహనాన్ని శుక్రవారం అర్ధరాత్రి వైకాపా నాయకులు పెట్రోల్ పోసి తగలబెట్టడం నియోజకవర్గంలో చర్చనీయాంశం అయింది. కారును దగ్ధం చేసిన ఘటనలో బాధ్యులను పోలీసులు వెంటనే అరెస్టు చేయాలని, ఆ ఘటనతో సంబంధం ఉన్న ప్రతి ఒక్కరిపై చట్టపరమైన చర్యలు తీసుకోవాలని సత్య కోరారు. కొండపి నియోజకవర్గం రైతు వారి కుటుంబాలు ఎక్కువగా ఉంటూ ప్రశాంత తకు మారుపేరుగా రాష్ట్రంలో పేరు ఉందని సత్య అన్నారు. వైకాపా ఎంపీ ఎమ్మెల్యే అభ్యర్థులుగా వచ్చిన చెవిరెడ్డి భాస్కర్ రెడ్డి, ఆదిమూలపు సురేష్ లు ఓటమి భయంతో హింసాత్మక ఘటనలకు పాల్పడం మంచి పద్ధతి కాదని ఆయన అభిప్రాయపడ్డారు. ఎన్నికల్లో గెలుపు ఓటములు సర్వ సాధారణమని, ఓటర్ నిర్ణయాన్ని ప్రతి ఒక్కరు గౌరవించాల్సిందే నని సత్య తెలిపారు. వలస పక్షులు ఓటమి భయంతో నియోజకవర్గంలో హింసను ప్రేరేపిస్తూ అమాయకులను కేసులలో ఇరికించే ప్రయత్నం చేస్తున్నట్లు అనుమానం వ్యక్తం చేశారు. గతంలో ప్రతిపక్ష హోదాలో నారా చంద్రబాబు నాయుడు ఎర్రగొండపాలెం నియోజకవర్గానికి వచ్చినప్పుడు మంత్రి సురేష్ అర్ధ నగ్న ప్రదర్శన చేసి, ఎన్ఎస్‌జీ కమాండోలపై దాడి చేసిన విషయాన్ని సత్య గుర్తు చేశారు. అదేవిధంగా చెవిరెడ్డి భాస్కర్ రెడ్డి తన కుమారుడు చంద్రగిరిలో ఓటమి భయంతో తెలుగుదేశం పార్టీ అభ్యర్థి పులివర్తి నానిపై తిరుపతిలో చేసిన దాడిని గుర్తు చేశారు. వలస పక్షులకు హింసాత్మక ఘటనలు, ఘర్షణలు, దాడులు, దౌర్జన్యాలు చేస్తేనే గెలుస్తాము అనుకోవడం మూర్ఖత్వం అన్నారు. చిగురుపాటి గిరి కుటుంబానికి తెలుగుదేశం పార్టీ అండగా నిలుస్తుందని, వారి కుటుంబ సభ్యులు ధైర్యంగా ఉండాలని సత్య కోరారు.

## మల్లవరం వెంకటేశ్వరస్వామికి శిద్ధా రాఘవరావు ప్రత్యేక పూజలు

మద్దిపాడు, మేజర్‌న్యూస్: మండలంలోని మల్లవరం గ్రామంలోని ప్రముఖ పుణ్యక్షేత్రం శ్రీ వేంకటేశ్వర స్వామి వారి వార్షిక బ్రహ్మోత్సవాల సందర్భంగా శనివారం స్వామి వారిని మాజీ మంత్రి శిద్దా రాఘవరావు దర్శించుకొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఆలయ అర్చకులు నారా యణం వెంకటాచార్యులు శిద్దా రాఘవరావుకి ఆలయ మర్యాదలతో స్వాగతం పలికి వేద ఆశీర్వచనాలతో స్వామి వారి శేష వస్త్రాలు, తీర్థ ప్రసాదాలు అందచేశారు. ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ మాజీ చైర్మన్ నారా నాగిరెడ్డి, ఆర్యవైశ్య నాయకులు పాల్గొన్నారు.








## టిడిపి నేత గిరి కారు దగ్ధం

**అర్ధరాత్రి పెట్రోల్ పోసి కారు తగలపెట్టిన దుండగులు**

**పూర్తిగా కాలిపోయిన కారు, రంగంలోకి పోలీసులు**

**రాజకీయ ప్రేరేపిత దాడులు సరికాదు: స్వామి**

సింగరాయకొండ, మేజర్‌న్యూస్ : మండల పరిధిలోని మూలగుంటపాడు గ్రామంలో చిగురుపాటి గిరికి సంబంధించిన కారు దగ్ధమైయ్యింది. అర్ధరాత్రి గుర్తు తెలియని దుండగులు పోట్రోల్ పోసి తగలపెట్టి పారిపోయారు. దీంతో ఒక్కసారిగా గ్రామం ఉలిక్కిపడింది. కారు అగ్నికి పూర్తిగా ఆహుతి అయ్యింది. చిగురుపాటి గిరి పోలీసులకు సమాచారం అందించి కేసు పెట్టారు. కేసు నమోదు చేసుకున్న పోలీసులు దర్యాప్తు ప్రారంభించారు. రాజకీయ కోణంలోనే జరిగిందా...? లేక వ్యక్తిగత కారణాలు ఏవైనా ఉన్నాయా...? అనే విధంగా పోలీసులు దర్యాప్తు ప్రారంభించారు.

### రాజకీయ దాడులు సరికాదు: స్వామి

వైసిపి నేతలు రాజకీయ ప్రేరేపిత దాడులు చేయడం సరైన పద్ధతి కాదని ఎన్డీయే కూటమి కొండేపి అసెంబ్లీ అభ్యర్థి డా. డోల బాలవీరాంజనేయస్వామి హెచ్చరించారు. కారు దగ్ధమైన ఘటనకు బాధ్యులను గుర్తించి చర్యలు తీసుకోవాలని జిల్లా ఎస్పీకి ఫిర్యాదు చేసినట్లు స్వామి తెలిపారు. ప్రశాంతతకు నెలవైన కొండపి నియోజకవర్గంలో ఇటువంటి ఘటనలు జరగటం దురదృష్టకరమన్నారు. చిగురుపాటి గిరి కుటుంబానికి తెలుగుదేశం పార్టీ పూర్తిగా అండగా నిలుస్తుందని, వారి కుటుంబ సభ్యులు ధైర్యంగా ఉండాలని స్వామి సూచించారు.

## గ్రంథాలయంలో వేసవి విజ్ఞాన శిబిరం



మార్కాపురం, మేజర్‌న్యూస్: స్థానిక శాఖ గ్రంథాలయం నందు శనివారం వేసవి విజ్ఞాన శిబిరంను నిర్వహించడం జరిగినది. ఈ కార్యక్రమంలో విద్యార్థులచే కథలు చెప్పించడం, పుస్తకములు చదివించడం, పుస్తక సమీక్ష చేయించడం, చదరంగం నేర్పించడం, బ్రెయిన్ గేమ్స్ ఆడించటం జరిగినది. ఈ కార్యక్రమంకు కొల్లి విజయ లక్ష్మి పాల్గొని ఏకాగ్రత గురించి తెలియచేయుట జరిగినది. విద్యార్థులకు పాటలు పాడుట నేర్పించడం జరిగినది. ఈ కార్యక్రమంలో 12 మంది విద్యార్థినీ విద్యార్థులు పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో గ్రంథ పాలకులు జీవి శివారెడ్డి, విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.

## సాదాసీదాగా మండల పరిషత్ సమావేశం



భట్టిప్రోలు,మేజర్‌న్యూస్: భట్టిప్రోలు మండల పరిషత్ సర్వసభ సమావేశం ఎన్నికల కోడ్ ఉన్న నేపథ్యంలో సాదాసీదాగా శనివారం మధ్యాహ్నం కార్యాలయ సమా వేశ హాలులో ఎంపీపీ అధ్యక్షతన జరిగింది. సమావేశానికి అధ్యక్షత వహించిన మండల పరిషత్ అధ్యక్షురాలు దావూరి వెంకటలలిత మల్లేశ్వరరావు మాట్లాడుతూ మండల పరిధిలో సమస్యలపై అధికారులు వివరిం చాలని తెలిపారు. సమావేశంలో నీటిపారుదల శాఖ వైద్య శాఖ, పారిశుద్ధ్య శాఖ,విద్యాశాఖ,వ్యవసాయ శాఖ అధి కారులు సమస్యలను వివరించడం జరిగింది. ముఖ్య ముగా గ్రామాలలో వేసవిలో నీటి ఎద్దడి తలెత్తకుండా ప్రజలు ఇబ్బంది పడకుండా నీటి సమస్యలను నివారిం చాలని ఎక్కడైనా పైపులైన్లు,బోర్లు మరమ్మత్తులు ఉన్న చో త్వరగా వాటిని మరమ్మత్తులు చేయాలని అధికా రు లను ఎంపీపీ లలిత కుమారి ఆదేశించారు.అలాగే వైద్య శాఖ సిబ్బంది రాత్రి వేళల్లో డ్యూటీలను తప్పని సరిగా నిర్వహించాలని ఆదేశించారు. విద్యాశాఖ వారిని నాడు-నేడు పనులను వెంటనే పూర్తిచేసి నివేదికను అందిం చవలసినదిగా ఆదేశించడం జరిగినది.ఈ కార్యక్రమంలో ఎం పీడీవో మల్లికార్జునరావు,జడ్పీటీసీ తిరువీదుల ఉదయ భాస్కరిబాలాజీ,వైస్ ఎంపీపీ మల్లోలు ఉషారాణి, భట్టిప్రోలు పిఎసిఎస్ చైర్ పర్సన్ గుమ్మడి సాంబ శివరావు, ఎంపిటీసీ లు,పలు గ్రామాల సర్పంచులు, వివిధశాఖల అధికారులు, సచివాలయ కార్యదర్శులు పాల్గొన్నారు.

## ముగిసిన ఉచిత కరాటే శిక్షణ తరగతులు



కర్లపాలెం, మేజర్‌న్యూస్: కర్లపాలెం శ్రీ రామకృష్ణ సేవా సమితిలో న్యూ స్పోర్ట్స్ కరాటే డూ కాస అసోసియేషన్ ఆఫ్ ఆంధ్రప్రదేశ్ ,శ్రావణ్ ఇంటర్నేషనల్ స్పోట్స్ అకాడమీ సంయుక్త ఆధ్వర్యంలో గత 20 రోజులుగా నిర్వహిస్తున్న ఉచిత కరాటే శిక్షణ శనివారంతో ముగిసింది.20 రోజుల పాటు 80 మందికి శిక్షణ ఇచ్చినట్లు ఎన్ ఎస్ కె కె ఏ ఏ పి ప్రెసిడెంట్ ఎన్ శ్రావణ్ కుమార్ ,సెక్రటరీ కె.నవీన్ కుమార్ తెలిపారు.20 రోజుల పాటు కరాటే లో ఉచిత శిక్షణ ఇచ్చిన శ్రావణ్ కుమార్ ,నవీన్ కుమార్ లకు సమితి అధ్యక్షులు తిమ్మరాజు వెంకట సుబ్బారావు ,వ్యవస్థాపకులు కాటూరి వెంకటేశ్వరరావు ,ఉపాధ్యక్షులు ఏ. వెంకటేశ్వర్లు అభినందనలు తెలియజేశారు. ఈ సందర్భంగా శ్రావణ్ కుమార్ ,నవీన్ కుమార్‌లు మాట్లాడుతూ ఫిజికల్ ఫిట్నెస్ ,సెల్ఫ్ కాన్ఫిడెన్స్ లెవల్ ,ఐక్యూ లెవెల్ ,స్పోర్ట్స్ అండ్ ట్రెడిషినల్ ఆక్టివిటీస్ పెంపుదుతాయని తెలిపారు.

# శ్రీ రుక్మిణి సత్యభామ సమేత వేణుగోపాలస్వామి కళ్యాణ మహోత్సవం





త్రిపురాంతకం, మేజర్‌న్యూస్: తెలుగురాంతకం మండలం సోమే పల్లె గ్రామంలో కొలువుదీరినశ్రీ రుక్మిణి సత్యభామ సమేత శ్రీ వేణుగోపాల స్వామి వారి తొమ్మిదవ వార్షికోత్సవ సందర్భంగా స్వామివారి కల్యాణ మహోత్సవం వేదమంత్రాలతో మేళా తాళాల మధ్య స్వామి వారి కళ్యాణ మహోత్సవం వైభవంగా జరిగింది. సోమేపల్లి గ్రామంలోని ప్రజలంతా సమైక్య భావంతో భక్తి శ్రద్ధలతో ఉపవాసాలతో శ్రీ రుక్మిణి సత్యభామ శ్రీ రుక్మిణి సత్యభామ సమేత శ్రీ వేణుగోపాల స్వామి వారలను ప్రతిష్టించి ప్రతి ఏటా గ్రామంలోని వారంతా స్వామివారి కళ్యాణ మహోత్సవాన్ని అర్చకులు సుబ్రమణ్యం తమ శిష్య వర్గమైన రుత్వికులతో వేదమంత్రాలతో తెల్లవారుజాము నుండే గణపతి పూజతో ప్రారంభించి స్వామి వారి కళ్యాణ మహోత్సవాన్ని కన్నుల పండుగగా చేశారు. ముఖ్యంగా గ్రామంలోని మహిళ లందరూ భక్తిశ్రద్ధలతో ఉపవాసాలతో స్వామి వారికి పూల మాలలు వేసి పసుపు కుంకుమలతో అలంకరించి నూతన వస్త్రాలను కట్టబెట్టి చూసేందుకు రెండు కళ్ళు చాలవన్నట్టుగా అలంకరణ చేసి ఆనందోత్సాహాలతో ఈ కళ్యాణ మహోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. ఏడాదికోసారి జరిపే ఈ కళ్యాణ మహోత్సవాన్ని చూసేందుకు సుదూర ప్రాంతాల నుంచి సోమేపల్లి గ్రామానికి వచ్చి భక్తిశ్రద్ధలతో స్వామివారి కల్యాణ మహోత్సవంలో భక్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు. యుక్త వయసులో ఉన్న ఆడపడుచులు యువకులు వివాహం కాని వారు ఈ స్వామివారి కల్యాణ మహోత్సవంలో పాల్గొంటే తమకు కూడా కళ్యాణం త్వరలో జరుగుతుందని ఆశాభావంతో అధిక సంఖ్యలో వచ్చి ఈ కళ్యాణ మహోత్సవంలో పాల్గొని ఆనందోత్సవాలతో కళ్యాణ మహోత్సవాన్ని జరిపించారు. స్వామివారికి కర్పూర నీరాజనాలు సమర్పించి భక్తిశ్రద్ధలతో కళ్యాణం చేసిన అనంతరం వచ్చిన భక్తులకు తీర్థప్రసాదాలు అందించి ఆశీర్వదించారు అనంతరం అందరికీ భోజన సదుపాయం కూడా కల్పించారు ఈ కార్యక్రమాన్ని గ్రామంలోని అందరూ ఐక్యత భావంతో కళ్యాణ మహోత్సవాన్ని వైభవంగా నిర్వహించారు.

# 28న ఎద్దు బండ లాగుడు పోటీలు



సి.ఎస్.పురం, మేజర్‌న్యూస్: మండలంలోని డిజిపేట గ్రామంలో శ్రీకోదండరామస్వామి దేవస్థానం వార్షిక కళ్యాణ మహోత్సవాల సందర్భంగా ఈనెల 28వ తేది మంగళవారం ఉదయం రాష్ట్రస్థాయి ఎద్దుల బండలాగుడు పోటీలు నిర్వహించనున్నట్లు దేవస్థానం కమిటీ పెద్దలు నిర్వాహకులు తెలిపారు. ఎద్దుల బండలాగుడు పోటీలలో ప్రథమస్థానంలో నిలిచే ఎద్దులజతకు డాక్టర్ ఫార్మసీ అధినేత డాక్టర్ తులాబందుల చలమయ్య నాయుడు సహకారంతో 70,000 రూపాయలు అదేవిధంగా రెండవస్థానంలో రాణించే ఎద్దులజతకు డిజిపేట ఎంపిటిసి మితికాల ప్రభావతి గురవయ్య సహకారంతో 50,000 రూపాయలు మూడవస్థానంలో వచ్చు ఎద్దులజతకు దేవస్థానం కమిటీ సహకారంతో 30,000 రూపాయలు నగదుబహుమతిఅందజేయనున్నట్లు నిర్వాహకులు తెలిపారు. అదేవిధంగా శనివారం ఉదయం శ్రీకోదండరామస్వామి కళ్యాణమహోత్సవాలకు అంకురార్పణ చేశారు. ఈ సందర్భంగా దేవస్థానం అర్చకులు పి.రామ్మూర్తిశర్మ ఆధ్వర్యంలో పూజలునిర్వహించి కలశ ప్రతిష్ఠ చేసి అనంతరం ఉభయదాతలచే ప్రత్యేక పూజలు చేసి తీర్థప్రసాదాలు అందజేశారు.

## విభిన్న ప్రతిభావంతులను గుర్తింపుకు సర్వే



కర్లపాలెం, మేజర్‌న్యూస్: మే 1వ తారీఖు నుంచి జూన్ 9వ తారీఖు వరకు మండలంలో ఉన్న విభిన్న ప్రతిభావంతులను గుర్తించటానికి సర్వే నిర్వహిస్తున్నట్లు ఐడి జిల్లా కో ఆర్డినేటర్ జ్యోస్నా అన్నారు. కర్లపాలెం మండలం చింతాయపాలెంలో భవత కేంద్రం ఉపాధ్యాయులు ఎన్. లక్ష్మి ప్రసన్న, సిహెచ్ చందన నిర్విహి స్తున్న సర్వేను జ్యోస్నా, డిసిడిఓ చారులత సందర్శించారు. ఈ సర్వేకి అంగన్ వాడి కార్యకర్తలు, సచివాలయాలలో ఉన్న ఎడ్యుకేషన్ వెల్ఫేర్ అసిస్టెంట్ల సహకారంతో ఇంటింటా సర్వే నిర్వహిస్తున్నట్లు తెలిపారు. పిల్లల్ని గుర్తించేందుకు సహకరించిన వెల్ఫేర్ ఎడ్యుకేషన్ అసిస్టెంట్ లక్ష్మీ నారాయణ, ఐఆర్పిలు ఎన్.లక్ష్మి ప్రసన్న, సి హెచ్ చందనను అభినందించారు.0 నుంచి 18 సంవత్సరాలు లోపు పిల్లలను గుర్తించటానికి సర్వే కొనసాగు తుందని తెలిపారు.

# శ్రీ వెంకటేశ్వర స్వామి వారి కళ్యాణం






మద్దిపాడు, మేజర్‌న్యూస్: మండల పరిధిలోని మల్లవరం గ్రామంలో వేంచేసి ఉన్న కలియుగ దైవం శ్రీ వేంకటే శ్వర స్వామి వారి బ్రహ్మోత్సవాలు శనివారం అంగ రంగ వైభవం గా నిర్వహించారు. ఆలయ ప్రధాన అర్చకులు నారా యణం వెంకటాచార్యులు, నారాయణం రాజశేఖర్ ఆచా ర్యులు, దివి వెంకటా శేషాచార్యులు, శ్రీనివాస కృష్ణమా చార్యులు స్వామివారి కళ్యాణాన్ని వైభవంగా జరిపించారు. స్వామి వారి కళ్యాణాన్ని తిలకించేందుకు దేవస్థానానికి భక్తులు పోటెత్తారు. శ్రీతరంగా విద్వాన్ ఘోరకవి సంపత్ కుమార్ ఆధ్వర్య ంలో వినిపించిన తరంగా గానం భక్తులను అలరింపజేసింది. స్వామి వారిని దర్శించుకునేందుకు క్యూలైన్లలో నిలబడి నిరీక్షించారు. వందలాదిగా వచ్చిన భక్తులకు క్యూలైన్లలో ఎలాంటి అసౌకర్యం కలగకుండా పోలీసులు బందోబస్తు ఏర్పాటు చేశారు. అడుగడుగున మల్లవరం గ్రామ ప్రజలు, భక్త బృందాలు తాగునీరు, మజ్జిగ, చలివేంద్రాలు ఏర్పాటు చేశారు. మల్లవరం గ్రామంలో దేవస్థానం ప్రాంగణం వద్ద అనేక సామాజిక వర్గాలకు చెందినవారు వారి, వారి అన్నదాన సత్రాలలో ఉచిత అన్నప్రసాద వితరణ చేశారు. వందలాది భక్తులు ఎటువంటి ఇబ్బందులు కలగకుండా ఆయా కేంద్రా లలో అన్నప్రసాదాన్ని స్వీకరించారు. భక్తులకు ఎటువంటి అసౌకర్యం కలగకుండా దేవస్థానం మాజీ ఛైర్మన్ నారా నాగిరెడ్డి, ఇఓ దామా సుబ్బారావు, కమిటీ సభ్యులు ఏర్పాట్ల ను పర్యవేక్షించారు.

## విరబూసిన మే పుష్పాలు



భట్టిప్రోలు, మేజర్‌న్యూస్: మండల కేంద్రమైన భట్టిప్రోలు లో విరబూసిన మే పుష్పాలు చూపరులను విశేషంగా ఆకర్షిస్తున్నాయి.భట్టిప్రోలులోని విశ్వేశ్వర నగర్ లో నివాస ముంటున్న ఎ.పి.చేనేత కార్మిక సంఘం రాష్ట్ర సమితి సభ్యురాలు గొట్టుముక్కల లక్ష్మి ఇంటి ఆవరణలో విరబూసిన ఈ మే పుష్పాలు పలువుర్ని ఆకర్షిస్తున్నాయి.గత సంవత్సరం వేసవి ఎండలు తీవ్రత వలన జూన్ నెలలో పుష్పాలు వచ్చాయని,ఈ ఏడాది మే 15వ తేదీ తరువాత వరుసగా మూడు రోజుల పాటు వర్షాలు కురవడంతో పుష్పాలకు చెందిన చెట్టుకు సంబంధించిన మొల కలు వచ్చి పుష్పాలు విరబూశాయని ఆమె తెలిపారు.


# 29న భైరవకోనలో టెండర్ కం బహిరంగ వేలం పాటలు



సి.ఎస్.పురం, మేజర్‌న్యూస్: ప్రసిద్ధిగాంచిన ప్రముఖ పర్యాటక శైవక్షేత్రమైన భైరవకోనలో 2024-25 సంబంధించి దుకాణాలు నిర్వాహణకు టెండర్ కం బహిరంగ వేలంపాటలు ఈనెల 29వతేది బుధవారం దేవస్థానం ఆవరణలో నిర్వహించనున్నట్లు ఇఓ నర్రానారాయణరెడ్డి, ట్రస్టుబోర్డు చైర్మన్ సిద్దురమణారెడ్డి ఒకప్రకటనలో తెలిపారు. 01-06-2024 నుండి 31-05-2025 వరకు అనగా సంవత్సరం కాలంపాటు హక్కులు పొంది నిర్వహించుటకు వేలం పాటలు నిర్వహించబడునని పాటలు దక్కించుకున్న వారు దేవస్థానం నిబంధనలను పాటించాలని తెలిపారు. ఈసంద ర్భంగా వాహన పార్కింగ్ రుసుం వసూలుహక్కు, కొబ్బరికా యలు పూజాద్రవ్యములు చీరెలు అమ్ముకునే హక్కు, మిఠాయిలు అమ్ముకును హక్కు, ఫ్యాన్సీ వస్తువులు అమ్ముకును హక్కు, కూల్ డ్రింక్స్ అమ్ముకునుటకు, ఫలహారశాల నిర్వహణకు, క్యాసెట్లు సిడీలు అమ్ము కునుటకు, అమ్మవారికి సమర్పించిన చీరెలు జాకెట్లు పోగుచేసుకునేందుకు, కొబ్బరి చిప్పలు పోగుచేసుకునే హక్కు, తలనీలాలు పోగుచేసుకునుటకు వేలం పాటలు నిర్వహించబ డునని వాహనాల పార్కింగ్ రుసుం వసూలు నుం డి కూల్ డ్రింక్స్ అమ్ముకును వరకు 50,000 రూపాయలు ధరావత్తు, ఫలహారశాల నుండి తలనీలాలు పోగువరకు 25,000 రూపాయలు ధరావత్తు చెల్లించి పాటలలో పాల్గొనగలరని వేలంపాటల నిర్వాహణకు సంబంధించి పూర్తిఅధికారం దేవస్థానంవారిదేనని ఇఓ నారాయణరెడ్డి, చైర్మన్ రమణారెడ్డి తెలిపారు.

# కరెంట్ అఫైర్స్ జాతీయం

- రిపబ్లిక్ డే వేడుకల పరేడ్‌లో అందరూ మహిళలే ఉన్న పటాలం పాల్గొంది. ఈ తొలి ఆల్-విమెన్ కాంటింజెంట్‌కు కంటి వైద్యురాలు, మేజర్ శ్రీష్టి ఖుల్లర్ నేతృత్వం వహించనున్నారు.
- సుప్రీంకోర్టు తొలి మహిళా న్యాయమూర్తి ఫాతిమా బీవీ, నటులు మిథున్ చక్రవర్తి, విజయకాంత్, చిరంజీవి, మాజీ ఉపరాష్ట్రపతి వెంకయ్యనాయుడిని పద్మ భూషణ్ వరించింది.
- 'ప్రధాన మంత్రి సూర్యోదయ యోజన'ను ప్రారంభిస్తున్నట్టు ప్రధాని మోదీ తెలిపారు. కోటి ఇళ్లపైన రూఫ్‌టాప్ సోలార్‌ను అమర్చాలనేది దీని లక్ష్యం. ఈ నిర్ణయం వల్ల పేద, మధ్య తర గతి ప్రజల కరెంటు బిల్లుల ఖర్చు తగ్గడమే కాకుండా, భారత దేశం ఇంధన రంగంలో స్వయం సమృద్ధం అవుతుంది.
- అస్సాం లోని కాజిరంగా నేషనల్ పార్క్ లో అరుదైన గోల్డెన్ టైగర్ (బంగారు వర్ణపు పులి) కనిపించింది.
- భారత రిపబ్లిక్ డే వేడుకలలో కర్తవ్యపథ్‌లో భారత రాష్ట్రపతి ద్రౌపది ముర్ము జాతీయ పతాకాన్ని ఆవిష్క రించారు. ఈ గణతంత్ర వేడుకలకు ఫ్రాన్స్ అధ్య క్షుడు ఇమాన్యుయేల్ మాక్రాన్ ముఖ్య అతిథిగా హాజరయ్యారు. రాష్ట్రపతి ద్రౌపది ముర్ము, ఫ్రాన్స్ అధ్యక్షుడు మాక్రాన్ సంప్రదాయ బగ్గీలో వేదిక వద్దకు చేరుకున్నారు. దాదాపు 40 ఏళ్ల తర్వాత గణతంత్ర వేడుకల్లో ఈ బగ్గీని వినియోగించారు.
- ఉత్తరప్రదేశ్‌లోని వారణాసిలో జ్ఞానవాపి మసీదులో పురాతన హిందూ దేవాలయం స్థానంలోనే జ్ఞానవాపి మసీదును నిర్మించారని భారత పురావస్తు శాఖ (ఏఎస్ఐ) తేల్చింది.
- 18వ లోక్‌సభ ఎన్నికల్లో దాదాపు 96 కోట్ల మందికి పైగా పౌరులు ఓటేసేందుకు అర్హులుగా ఉన్నారు. వీరిలో 47 కోట్ల మంది మహిళలు, 18 లక్షల మంది దివ్యాంగులు. ఉన్నారని, మొత్తం ఓటర్లలో 1.73 కోట్ల మందికి పైగా 18-19 ఏండ్ల వయస్సుల వారేనని ఎన్నికల సంఘం పేర్కొన్నది.
- బిహార్‌లో జేడీయూ అధినేత నితీశ్‌కుమార్ తొమ్మి దోసారి ముఖ్యమంత్రిగా ప్రమాణస్వీకారం చేశారు. ఆర్జేడీ, కాంగ్రెస్‌తో కలిసి ఏర్పాటు చేసిన మహాఘట్ బంధ న్‌కు గుడ్‌బై చెప్పిన నితీశ్‌కుమార్ మళ్లీ బీజేపీతో కలిసి కొత్త ప్రభుత్వాన్ని ఏర్పాటు చేశారు. పట్నాలోని రాజ్‌భవన్‌లో గవర్నర్ రాజేంద్ర ఆయనతో ప్రమాణ స్వీకారం చేయించారు.
- మహారాష్ట్రలో మరాఠా రిజర్వేషన్ల ఉద్యమ డిమాండ్ల కు ప్రభుత్వం అంగీకారం తెలపటంతో ఉద్యమ కారు డు మనోజ్ జరాంగే నిరసన దీక్షను విరమించారు.
- ప్రతి పదిలక్షల జనాభాకు 52 కాలేజీలతో దేశం లోనే తెలంగాణ రెండో స్థానంలో నిలిచింది. 66 కాలేజీలతో కర్ణాటక తొలి స్థానంలో ఉన్నది. ఇక జిల్లాల పరంగా చూస్తే హైదరా బాద్ 491 కాలేజీలతో దేశంలోనే మూడో స్థానంలో, రంగారెడ్డి(349) ఆరో స్థానంలో నిలిచాయి. ఈ మేరకు కేంద్ర విద్యా శాఖ గురువారం విడుదల చేసిన ఆలిండియా సర్వే ఫర్ హయ్యర్ ఎడ్యుకేషన్-ఏఐఎస్‌హెచ్ఈ (2021-22)నివేదిక వెల్లడించింది.
- గణతంత్ర దినోత్సవాన్ని పురస్కరించుకొని కేంద్ర ప్రభుత్వం పద్మ పురస్కారాలను ప్రకటించింది. ప్రముఖ సినీనటుడు చిరంజీవి, మాజీ ఉపరాష్ట్రపతి వెంకయ్యనాయుడుకు పద్మవిభూషణ్ పురస్కారం లభించింది. ఈ ఏడాది మొత్తం 132 మందికి పద్మ అవార్డులను ప్రకటించగా.. అందులో 110 మందికి పద్మశ్రీ అవార్డులు దక్కాయి. తెలంగాణకు చెందిన ఐదుగురు, ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్రానికి చెం దిన హరికథ కళాకారిణి ఉమామహేశ్వరి పద్మశ్రీ అవార్డులకు ఎంపిక య్యారు.
- టీమిండియా ఆఫ్ స్పిన్నర్ రవిచంద్రన్ అశ్విన్ ఐసీసీ టెస్ట్ ర్యాంకింగ్స్‌లో బౌలర్‌గా నెంబర్‌వన్ స్థానాన్ని నిలబెట్టుకున్నాడు.
- కేంద్ర ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్.. 2024-25 ఆర్థిక సంవత్సరానికి గాను మధ్యంతర బడ్జెట్‌ను ప్రతిపాదించారు. వచ్చే ఆర్థిక సంవత్సరంలో మొదటి నాలుగు నెలల కోసం మాత్రమే తాత్కాలిక బడ్జెట్‌ను ప్రతిపాదిస్తున్నామని, జూలైలో పూర్తిస్థాయి బడ్జెట్‌ను ప్రవేశపెడతామని చెప్పారు.
- ఢిల్లీలో జరిగిన భారత్ మొబిలిటీ గ్లోబల్ ఎక్స్‌పోను ఉద్దేశించి మాట్లాడుతూ భారత్ ప్రపంచంలో మూడో అతిపెద్ద ఆర్థిక వ్యవస్థగా అవతరిస్తుందని ప్రధాని నరేంద్ర మోదీ అన్నారు.. గత పదేండ్లలో దేశంలో దాదాపు 25 కోట్ల మంది ప్రజలు పేదరికం నుంచి బయటపడ్డారని, 2047 నాటికి భారత్ అభివృద్ధి చెందిన దేశంగా పురోగమిస్తుందని అన్నారు. 2014కు ముందు భారత్‌లో 12 కోట్ల కార్లు విక్రయిస్తే, 2014 నుంచి 21 కోట్లకు పైగా కార్లు అమ్ముడయ్యాయని వివరించారు.
- మనీ లాండరింగ్ కేసులో జార్ఖండ్ సీఎం హేమంత్ సోరెన్‌ను ఈడీ అరెస్ట్ చేయడంతో ఆయన రాజీనామా చేశారు. జేఎంఎం ఉపాధ్యక్షుడు చంపాయ్ సోరెన్ జార్ఖండ్ కొత్త ముఖ్యమంత్రిగా ప్రమాణస్వీకారం చేయగా, పది రోజుల్లోగా అసెంబ్లీ బలం నిరూపించుకోవాలని ఆయననుగవర్నర్ ఆదేశించారు.
- భారత్‌లో 2022లో కొత్తగా 14.1 లక్షల క్యాన్సర్ కేసులు నమోదు అయ్యాయి. ఆ ఏడాది సుమారు 9.1 లక్షల మంది ఆ వ్యాధి వల్ల మరణించారు. ఎక్కువ శాతం భారతీయుల్లో రొమ్ము క్యాన్సర్ ఉన్నట్లు ప్రపంచ ఆరోగ్య సంస్థ వెల్లడించింది. పెదవు, నోరు, ఊపిరితిత్తులు క్యాన్సర్ కేసులు ఎక్కువ శాతం పురుషుల్లో ఉన్నాయి. నోటిక్యాన్సర్స్ 15.6 శాతం, శ్వాసకోశ క్యాన్సర్ 8.5 శాతం కేసులు ఉన్నాయి. ఇక మహిళల్లో రొమ్ము, సర్వైకల్ క్యాన్సర్ కేసులు ఎక్కువగా ఉన్నాయి.
- ఉత్తర ప్రదేశ్‌లోని జ్ఞానవాపి మసీదు సెల్లార్‌లో ఉన్న హిందూ దేవతా విగ్రహాలకు పూజలు 31 ఏళ్ల తర్వాత పునఃప్రారంభమయ్యాయి.
- గ్లోబల్ కరప్షన్ ఇండెక్స్‌లో భారత్ 93వ స్థానంలో నిలిచింది. గత ఏడాది 85వ ర్యాంకులో నిలిచింది.
- దేశంలో మొత్తం 718 మంచు చిరుతలు ఉన్నట్లు 'వైల్డ్ లైఫ్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ ఇండియా' తొలిసారి నిర్వహించిన శాస్త్రీయ గణనలో తేలిందని కేంద్ర అటవీ, పర్యావరణ, వాతావరణ మార్పుల శాఖ తెలిపింది.
- దేశంలోని 41 శాతం మంది జనాభా వంటకు ఇంధనంగా ఇప్పటికీ కట్టెలు, ఆవు పేడ వంటి ఇతర బయోమాస్ పదార్థాలను వినియోగిస్తున్నారని తాజా అధ్యయనం పేర్కొన్నది.
- తమిళనాట ప్రముఖ యువ హీరో విజయ్.. తమిళగ వెట్రి కళగం (తమిళనాడు విజయం పార్టీ) పేరుతో పార్టీ ప్రారంభిస్తున్నానని తెలిపారు.
- వాహనాల నంబరు పేట్లకు సంబంధించి తెలంగాణ స్టేట్ (టీఎస్)గా ఉన్న పేరును తెలంగాణ (టీజీ)గా మార్చాలని ప్రభుత్వం నిర్ణయించింది.
- ఇండో-పసిఫిక్ రీజియన్‌లో భారతదేశం తిరుగులేని శక్తిగా నిలవడానికి సర్వే నౌక 'ఐఎన్ఎస్ సంధాయక్' ఉపయోగపడుతుందని రక్షణ శాఖామంత్రి రాజ్‌నాథ్ సింగ్ అన్నారు. కోల్‌కతాలో తయారుచేసిన ఈ నౌకను విశాఖపట్నం నేవల్ డాక్ యార్డులో 'సంధాయక్' అంటే ప్రత్యేక పరిశోధక శక్తి అని అర్థం. పోర్టులు, హార్బర్లు, తీరప్రాంతాలు, లోతైన సముద్రాల గుండా నౌకలు ప్రయాణిం చడానికి అనువైన, సురక్షితమైన మార్గాలను సూచిం చడం దీని విధి. సముద్రం కిందన ఉండే కొత్త అంశాలను హైడ్రోగ్రాఫిక్ సర్వే ద్వారా వెలుగులోకి తీసుకువస్తుంది. నౌకలు ప్రయాణించే మార్గంలో ఎక్కడైనా అడ్డంకులు ఉన్నట్టయితే అప్రమత్తం చేస్తుంది. శనివారం ఆయన ప్రారంభించి జాతికి అంకితం చేశారు
- ఇంగ్లండ్‌తో విశాఖపట్నంలో జరుగుతున్న రెండో టెస్టు మ్యాచ్‌లో టీమిండియా యువ ఓపెనర్ యశస్వీ జైస్వాల్ డబుల్ సెంచరీ చేశాడు. చిన్నవయసు లోనే డబుల్ సెంచరీ (22 ఏండ్లకే) బాదిన మూడో భారతక్రికెటర్‌గా యశస్వీ రికార్డు సృష్టించాడు.
- అండర్-19 వరల్డ్‌కప్ క్రికెట్ ఫైనల్లో భారత్‌ను 79 పరుగుల తేడాతో ఓడించి ఆస్ట్రేలియా విశ్వ విజే తలుగా నిలిచింది.
- వివాహం, విడాకులు, వారసత్వం వంటి విషయాల్లో అందరికీ ఒకే తరహా నిబంధనల కోసం ఉద్దేశించిన ఉమ్మడి పౌరస్మృతి బిల్లు (యూసీసీ) కు ఉత్తరాఖండ్ అసెంబ్లీ ఆమోదం తెలిపింది. దీంతో యూసీసీ బిల్లును ఆమోదించిన తొలి రాష్ట్రంగా ఉత్తరాఖండ్ నిలిచింది.
- భారత్‌లో టీబీ.. కేసులు తగ్గుముఖం పడుతున్నాయి. 2015 కేసుల సంఖ్య మిలియన్ వరకు ఉండగా.. 2023 నాటికి 0.26 మిలియన్లకు తగ్గింది.
- 'భారత్ రైస్' బ్రాండ్ పేరుతో బియ్యం అమ్మకాల్ని కేంద్ర ప్రభుత్వం ప్రారంభించింది. సబ్సిడీ రేటులో కిలో రూ.29 ధరకు ఈ బియ్యం విక్రయిస్తారు.
- మథురలోని శ్రీకృష్ణ జన్మభూమి కాంప్లెక్స్‌లో ఒక ఆలయాన్ని మొఘల్ చక్రవర్తి ఔరంగజేబు ధ్వంసం చేసి, దానిపై మసీదు నిర్మించాడని 1920 నాటి బ్రిటిష్ ప్రభుత్వ గెజిట్ రికార్డులు చెబుతున్నాయని ఆగ్రా పురావస్తు శాఖ ఒక ఆర్టీఐ సమాధానంలో వెల్లడించింది. అయితే ఏఎస్ఐ తన సమాధానంలో 'శ్రీకృష్ణ జన్మభూమి' అనే పదాన్ని ప్రత్యేకంగా పేర్కొనలేదు
- టైఫాయిడ్ జ్వరంపై హైదరాబాద్ ఫార్మా దిగ్గజం భారత్ బయోటెక్ తయారుచేసిన టైఫాయిడ్ కంజుగేట్ వ్యాక్సిన్ సమర్థంగా పనిచేస్తున్నదని నిర్ధారించారు.
- జార్ఖండ్ అసెంబ్లీలో నిర్వహించిన బలపరీక్షలో సీఎం చంపయీ సోరెన్ నేతృత్వంలోని జేఎంఎం కూటమి ప్రభుత్వం నెగ్గింది.
- ఐఐటీ, కాన్పూర్ దేశంలోనే మొట్టమొదటి హైపర్‌వెలాసిటీ ఎక్స్‌పాన్షన్ టన్నెల్ టెస్ట్ ఫెసిలిటీని నిర్మించి విజయవంతంగా పరీక్షించింది. ఈ పరీక్ష విజయంతో అధునాతన హైపర్‌సానిక్ టెస్టింగ్ సామర్థ్యం కలిగిన దేశాల సరసన భారత్ నిలిచింది. ఎస్2 అని పిలిచే ఈ సదుపాయానికి జిగర్తాండ అనే మారుపేరు కూడా ఉన్నది.
- 2022-23 ఆర్థిక సంవత్సరంలో కేంద్రంలోని అధికార బీజేపీకి ఎలక్టోరల్ బాండ్ల రూపంలో దాదాపు రూ.1,300 కోట్ల విరాళాలు వచ్చాయి. ఎలక్టోరల్ బాండ్ల రూపంలో అధిక విరాళాలు పొందిన పార్టీగా బీజేపీ నిలిచింది.
- 2070 నాటికి భారత్ నెట్ జీరో ఎమిషన్ (కర్బన ఉద్గారాలు) స్థాయికి చేరుకోవాలని లక్ష్యంగా పెట్టుకున్నదని నిర్మలాసీతారామన్ తెలిపారు.
- మెదక్ జిల్లా పోచారం వన్యప్రాణుల అభయా రణ్యంలో ప్రపంచంలోనే అతిచిన్నదైన అడవిపిల్లి



సంచరిస్తున్నదని గుర్తించారు.
- భారత న్యాయవ్యవస్థలో భీష్మ పితామహుడిగా పేరు గడించిన ప్రముఖ న్యాయవాది ఫాలీ ఎస్ నారీమన్ (95) కన్నుమూశారు.
- జమ్ములో ఉధంపూర్-శ్రీనగర్-బారాముల్లా రైలు లింకుపై నిర్మించిన దేశంలోనే అత్యంత పొడవైన రైలు సొరంగాన్ని ప్రధాని మోదీ ప్రారంభించారు.
- విద్య, ప్రభుత్వ ఉద్యోగాల్లో మరాఠా వర్గానికి పది శాతం రిజర్వేషన్లు కల్పించే బిల్లును మహారాష్ట్ర శాసనసభ ఏకగ్రీవంగా ఆమోదించింది.
- జైన మతానికి చెందిన ప్రఖ్యాత ధర్మకర్త జైన మత 108వ గురువు, నగ్న ముని ఆచార్య విద్యాసాగర్ జీ మహారాజ్ తుదిశ్వాస విడిచారు.
- మహారాష్ట్ర మాజీ సీఎం మనోహర్ జోషి కన్నుమూ శారు. ఆయన వయసు 86 ఏళ్లు. 1995 నుంచి 1999 వరకు మహారాష్ట్ర సీఎంగా, 2002 నుంచి 2004 వరకు లోక్‌సభ స్పీకర్‌గా పని చేశారు.
- దేవాలయాలపై పన్ను విధించే బిల్లును కర్ణాటక రాష్ట్ర అసెంబ్లీ ఆమోదించింది. దీని ప్రకారం రూ. కోటి కంటే ఎక్కువ ఆదాయం ఉన్న దేవాలయాలు తమ ఆదాయంలో పది శాతం ప్రభుత్వానికి చెల్లించాలి.
- మైతీ వర్గీయులను ఎస్టీల జాబితాలో చేరుస్తూ గతం లో జారీ చేసిన ఉత్తర్వును మణిపూర్ హైకోర్టు రద్దు చేసింది.
- ఇండియన్ పీనల్ కోడ్‌తో పాటు బ్రిటిష్ హయాం నాటి క్రిమినల్ ప్రొసీజర్ కోడ్ , ఇండియన్ ఎవిడెన్స్ యాక్ట్ లను కేంద్రం ఇటీవల రద్దు చేసింది. వాటి స్థానంలో కూడా కొత్త బిల్లులను రూపొందించి లోక్‌సభలో ప్రవేశపెట్టింది. ఇండియన్ పీనల్ కోడ్ స్థానంలో ది భారతీయ న్యాయ సంహిత 2023 బిల్లును తీసుకొచ్చింది. క్రిమినల్ ప్రొసీజర్ కోడ్ స్థానంలో కొత్త చట్టం కోసం 'ది భారతీయ నాగరిక్ సురక్షా సంహిత 2023' బిల్లును, ఇండియన్ ఎవిడెన్స్ యాక్ట్ స్థానంలో కొత్త చట్టం కోసం 'ది భారతీయ సాక్ష్య బిల్లు 2023'ను రూపొందించింది. ఆ మూడు బిల్లుల్లో పార్లమెంట్‌లో పాసయ్యాయి. జూలై ఒకటో తేదీ నుంచి ఆ కొత్త న్యాయ చట్టాలు అమలవుతాయి.
- శరద్ పవార్ తన వర్గం నేషనలిస్ట్ కాంగ్రెస్ పార్టీ కొత్త గుర్తుగా 'బూర ఊదుతున్న మనిషి'ని ఎంచుకు న్నారు. శరద్ చంద్ర పవార్ నేతృత్వంలోని నేషనలిస్ట్ కాంగ్రెస్ పార్టీ ని ఆయన సోదరుడి కుమా రుడు అజిత్‌పవార్ చీల్చాడు. న్యాయస్థానం చివరకు అజిత్ పవార్ వర్గానిదే అసలైన ఎన్సీపీగా నిర్ధారిం చింది. దాంతో ఎన్సీపీ పాత గుర్తు అయిన గోడ గడియారం అజిత్ పవార్ వర్గానికి సొంతమైంది.
- ప్రధాని నరేంద్ర మోదీ ద్వారకలో అతిపెద్ద ఐకానిక్ కేబుల్ బ్రిడ్జ్ 'సుదర్శన సేతు' ను ప్రారంభించారు. ద్వారకాధీశ్ ఆలయాన్ని సందర్శించి శ్రీకృష్ణుడికి ప్రత్యేక పూజలు చేశారు. నీట మునిగిన పౌరాణిక ప్రాశస్త్య నగరం ద్వారకను సందర్శించారు.
- తెలంగాణలో మేడారం మహాజాతర చరిత్రలో సరి కొత్త రికార్డ్ నెలకొంది. నాలుగు రోజుల జాతరలో 1కోటి 30 లక్షల మంది భక్తులు సమ్మక్క సారక్క దేవతలను దర్శించుకున్నారని అధికారికంగా ప్రకటించింది ప్రభుత్వం.

## గ్రామాల్లోని ప్రజలు గొడవలు పడొద్దు

### అధికారులతో సమావేశం నిర్వహించిన ఐ.జి

దర్శి మేజర్ న్యూస్. ఎన్నికలు, కౌంటింగ్ సమయాలలో గొడవలు పడొద్దని గుంటూరు రేంజ్ ఐ. జి సర్వ త్రిపాఠి శ్రేష్ఠ అన్నారు. దర్శి డి.ఎస్.పి కార్యాలయంలో శనివారం జిల్లా ఎస్. పి సునీల్ సుమిత్ గరుడతో కలసి ఐ. జి సమావేశం నిర్వహించారు.



ఈ సందర్భంగా ఐ.జి మాట్లాడుతూ గ్రామాలలో ని ప్రజలు చిన్న పాటి గొడవలుకు పాల్పడొద్దని కోరారు. గొడవలుకు పాల్పడిన, ప్రేపించిన వారి పై చట్ట పరమైన చర్యలు తీసుకోనున్నంట్లు ఐ. జి తెలిపారు. ఈ కార్యక్రమం లో ఆయన వెంట ఎస్. పి సునీల్ సుమిత్ గరుడ, దర్శి డి.ఎస్. పి అశోక్ వర్ధన్, దర్శి, పొదిలి, త్రిపురాంతకం సి.ఐలు షమి ఊళ్ళ, మల్లిఖార్జున రావు, సుబ్బారావు, డివిజన్ పరిధిలోని ఎస్. ఐ లు పాల్గొన్నారు.



## పట్టణంలో పోలీసులు కార్డన్ సెర్చ్

దర్శి, మేజర్‌న్యూస్: పట్టణంలో శనివారం పోలీస్ అధికారులు కార్డన్ సెర్చ్‌ను నిర్వహించారు. స్థానిక సిఐ షేక్ షమివుల్లా, ఎస్ఐ సుమన్ సాయి



నగర్‌లో విస్తృత సోదలు నిర్వహించారు. సరి ఐయినా ధ్రువ పత్రాలు లేని 10 ద్విచక్ర వాహనాలను సీజ్ చేశారు. అదేవిధంగా నాలుగు ఆటో లను సీజ్ చేశారు. సరైన పత్రాలు లేకుండా వాహనాలను నడపటం నేరమాని అధికారులు తెలిపారు. ఇంటింటికి సోదలు నిర్వహించారు. కొత్త వ్యక్తులు ఎవరైనా కాలనీలోకి వస్తే తమకు వెంటనే సమాచారం ఇవ్వాలని కోరారు. సీజ్ చేసిన వాహనాల ను స్థానిక పోలీస్ స్టేషన్‌కు తరలించారు.

## ఏడుగురు పేకాటరాయుళ్లు అరెస్ట్

కొమరోలు, మేజర్‌న్యూస్: మండల పరిధిలోని అల్లినగరం గ్రామంలో పేకాట ఆడుతున్న ఏడుగురిని అరెస్టు చేసిన సంఘటన శనివారం నాడు చోటుచేసుకుంది. స్థానిక ఎస్ఐ మధుసూదన్ రావు తెలిపిన వివరాల ప్రకారం అల్లినగరం గ్రామంలో పేకాటాడుతున్న సమాచారం అందుకున్న తాము సంఘటన స్థలానికి వెళ్లి పేకాట రాయుళ్లను అదుపులోకి తీసుకొని, 10500 నగదును స్వాధీనం చేసుకున్నట్లు ఆయన తెలిపారు. పేకాట ఆడటం చట్టరీత్యా నేరమని అటువంటి వారిపై చట్టపరమైన చర్యలు తీసుకోవడం జరుగుతుందని, అలాగే మండలంలో చట్ట వ్యతిరేక కార్యకలాపాలు నిర్వహిస్తున్నట్లు ఎవరికీ సమాచారం తెలిసినా తమకు సమాచారం అందించాలని, అటువంటి వారి పేర్లు గోప్యంగా ఉంచి సంఘ వ్యతిరేక కార్యక్రమాలకు పాల్పడకుండా చూస్తామని, వారిపై చట్టపరమైన చర్యలు తీసుకుంటామని ఆయన తెలియజేశారు. కార్యక్రమంలో స్థానిక పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.



## అంతర్జాతీయ క్రీడాకారునికి ఆర్థిక సహాయం

వేటపాలెం, మేజర్‌న్యూస్: మండల పరిధిలోని పందిళ్ళపల్లి గ్రామానికి చెందిన విభిన్న ప్రతిభావంతుడైన పిచ్చుక నాగరాజు అంతర్జాతీయ పారా ఒలంపిక్స్ వాలీబాల్ పోటీలకు ఎంపికయ్యాడు. ఈనెల 28 నుంచి జూన్ మూడో తేదీ వరకు జరిగే పోటీలు చైనాలో జరగనున్నాయి. ఆర్థిక సహాయం లేక ఇబ్బందులు పడుతున్న నాగరాజుకు వేటపాలెం రోటరీ క్లబ్ 50 వేల రూపాయల ఆర్థిక సహాయాన్ని మంగళవారం అంద చేయడం జరిగిందని



వేటపాలెం రోటరీ క్లబ్ అధ్యక్షుడు బట్ట మోహన్ రావు తెలిపారు. రాష్ట్రం తరఫున నాగరాజు ఒక్కరే ఎంపికయ్యారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విభిన్న ప్రతిభా వంతుడైన నాగరాజు 2007, 2011లో జర్మనీ కంబోడియాలో జరిగిన పోటీల్లో పాల్గొని మన దేశానికి పతకాలు సాధించాడని వివరించారు.నిరుపేద చేనేత కుటుంబానికి చెందిన ఆయన ఎంతో కష్టపడి ఎదిగాడని వివరించారు.తన జీవితంలో రోటరీ క్లబ్ ద్వారా 50 వేల రూపాయలు సహాయం అందించడం మరపురాని సంఘటనని వివరించారు. ఎన్నారైలు పేరిసెట్ల లలిత బాబు, బొడ్డు వీరమల్లు, క్రీడాభిమానులు కట్ట రాజు వినయ్ కుమార్, సిద్ధిబుచ్చేశ్వరరావు, వడగ ప్రసాద్, యజ్ఞ నాగేంద్రప్రసాద్,పింజల శ్రీనివాసరావు, రొటేరియన్లు గొల్లపూడి సీతారాం, కొత్త వాసు, నాగేంద్రరావు, ఉపేంద్ర వాసు దేవ సింగ్ తదితరులు సహాయం అందించారని చెప్పారు. ఈ కార్యక్రమంలో రిటైర్డ్ ఏఈ యారాసు గణపతి, రోటరీ కార్యదర్శి ఏవి సురేష్ బాబు తదితరులు పాల్గొన్నారు.

## విద్యుత్ లోవోల్టేజి సమస్యను పరిష్కరించాలి

కనిగిరి, మేజర్‌న్యూస్: మున్సిపాలిటీ పరిధిలో విద్యుత్ లోవోల్టేజి సమస్యను పరిష్కరించాలని మున్సిపల్ చైర్మన్ షేక్ అబ్దుల్ గఫార్ అన్నారు. కనిగిరి మున్సిపాలిటీ పరిధిలో లో-వోల్టేజ్ విద్యుత్ సమస్యతో ప్రజలు ఇబ్బంది పడుతున్నారని కనిగిరి విద్యుత్ శాఖ కార్యాలయంలో విద్యుత్ శాఖ డిఈ హరిబాబుకు శనివారం కనిగిరి మున్సిపల్ చైర్మన్ అబ్దుల్ గఫార్ వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మున్సిపాలిటీ పరిధిలో ని ఏడవ వార్డు కొత్తూరు చింత గుంట్ల వారి వీధి, రెండవ వార్డులోని బీసీ కాలనీ, 11వ వార్డులోని కాశిరెడ్డి కాలనీ వద్ద గల ఎన్జీవో కాలనీ వద్ద లో వోల్టేజ్ విద్యుత్తు సమస్యతో ప్రజలు ఇబ్బంది పడుతున్నారని ఆయా ప్రాంతాల్లో అదనపు ట్రాన్స్ఫార్మర్లు ఏర్పాటు చేసిలో వోల్టేజ్ విద్యుత్ సమస్య లేకుండా పరిష్కరించాలని డిఈని కోరగా ఆయన సానుకూలంగాను



స్పందించి సమస్యను పరిష్కరించుటకు ప్రత్యేక చర్యలు చేపడతానని హామి ఇచ్చినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్‌తో పాటు ఏడి ఉమాకాంత్ ఉన్నారు.

## సారస్వత నికేతన్‌కు ఇన్వర్టర్, బ్యాటరీ బహుకరణ

వేటపాలెం, మేజర్‌న్యూస్: ప్రపంచ ప్రసిద్ధి గాంచిన వేటపాలెం సారస్వత



నికేతన్ గ్రంథాలయానికి వేటపాలెం రోటరీ క్లబ్ వారు బ్యాటరీ, ఇన్వెర్టర్లు శనివారం బహూకరించారు. రోటరీ అసిస్టెంట్ గవర్నర్ ఎం.సుధీర్ కుమార్ మాట్లాడుతూ వేటపాలెం రోటరీ క్లబ్ ఆధ్వర్యంలో పలు సేవా కార్యక్రమాలు చేయడం సంతోషదాయకమని అన్నారు. కరెంటు పోయినప్పుడు చదువుకునే పాఠకులకు ఏ ఇబ్బంది లేకుండా ఉండేందుకు 25 వేల రూపాయలు విలువైన ఇన్వర్టర్, బ్యాటరీ ఎంతో ఉపయోగపడుతుందని అన్నారు. వేటపాలెం రోటరీ క్లబ్ కు వచ్చిన సందర్భంగా రోటరీ గవర్నర్ డాక్టర్ బూసి రెడ్డి శంకర్ రెడ్డి గ్రంథాలయానికి అవసరమైన వస్తువుగా గుర్తించి ఇవ్వడం జరిగిందని అన్నారు. స్పాన్సర్ చేసిన వారు డాక్టర్ భూసి రెడ్డి శంకర్ రెడ్డి, సుధీర్ కుమార్‌లు. ఈ కార్యక్రమానికి రోటరీ అధ్యక్షులు బట్ట మోహన్ రావు అధ్యక్షత వహించారు. రోటరీ వ్యవస్థాపక అధ్యక్షులుసీతారాం, రోటరీ కార్యదర్శి ఏవి సురేష్ బాబు, సీనియర్ సభ్యులు పి.వెంకట సుబ్బారావు, కొత్త శ్రీనివాసరావు(వాసు), గ్రంథాలయ కార్యదర్శి పల్లపోతు వెంకటేశ్వర్లు, లైబ్రేరియన్ శ్రీవల్లి, సాహితీ వేత్త బీరం సుందర్రావు, రిటైర్డ్ ఏఈ యారాసు గణపతి తదితరులు పాల్గొన్నారు.

## కార్డెన్ సెర్చ్‌లో 12 వాహనాలు స్వాధీనం



కనిగిరి, మేజర్‌న్యూస్: మండలంలోని చాకిరాల గ్రామంలో శనివారం ఉదయం జిల్లా ఎస్పీ సుమిత్ సునీల్ గరుడ్ ఆదేశాల మేరకు కనిగిరి డిఎస్పి ఆర్ రామరాజు ఆధ్వర్యంలో కనిగిరి సీఐ వెంకటేశ్వరరావు పర్యవేక్షణలో పోలీసులు కార్డెన్ సెర్చ్ నిర్వహించారు. గ్రామంలో ఎలాంటి ధృవ పత్రాలు లేని 12 వాహనాలను సీజ్ చేసి కనిగిరి పోలీస్ స్టేషన్‌కు తరలించారు. ఈ సంధర్భంగా సీఐ డి.వెంకటేశ్వరరావు మాట్లాడుతూ జూన్ 4న ఎన్నికల కౌంటింగ్ సంధర్భంగా ఎటువంటి ఘర్షణలకు



తావివ్వకూడదని ప్రజలను హెచ్చరించారు. గ్రామంలో కొత్త వ్యక్తులు ప్రజాశాంతికి భంగం కలిగించే వారిపై తగు చర్యలు తీసుకుంటామని తెలిపారు. ఈ కార్యక్రమంలో కనిగిరి, హెచ్ఎమ్ పాడు, పి.సి.పల్లి ఎస్సైలు టి.త్యాగరాజు, శివ నాగరాజు, రమేష్ బాబు, సర్కిల్ పరిధిలోని పోలీసు సిబ్బంది పాల్గొన్నారు.

## సుందరయ్య అక్రమ సస్పెన్షన్‌ను ఎత్తివేయాలి

ఒంగోలు, మేజర్‌న్యూస్: స్టాప్ అండ్ వర్కర్స్ ఫెడరేషన్ రాష్ట్ర అధ్యక్షులు సిహెచ్ సుందరయ్య అక్రమ సస్పెన్షన్ ఎత్తివేసి వెంటనే విధుల్లోకి తీసుకోవాలని డిమాండ్ చేస్తున్నామన్నారు. స్టాఫ్ అండ్ వర్కర్స్ ఫెడరేషన్, ఆల్ ఇండియా రోడ్ ట్రాన్స్పోర్ట్ వర్కర్స్ ఫెడరేషన్ ప్రకాశం జిల్లా కమిటీ ఆధ్వర్యంలో ఒంగోలు సిఐటియు ఆఫీసు నందు రౌండ్ టేబుల్ సమావేశం జరిగింది. ఈ సమావేశానికి ఎస్ డబ్ల్యూ ఎఫ్ జిల్లా అధ్యక్షులు బి.వెంకటేశ్వరరావు, ఆటో యూనియన్ నగర కార్యదర్శి తంబి శ్రీనివాసులు అధ్యక్షత వహించారు. ఈ రౌండ్ టేబుల్ సమావేశంలో ఆల్ ఇండియా రోడ్ ట్రాన్స్పోర్ట్ వర్కర్స్ ఫెడరేషన్ జిల్లా ప్రధాన కార్యదర్శి గంటెనపల్లి



శ్రీనివాసులు మాట్లాడుతూ సుందరయ్య అక్రమ సస్పెన్షన్ రద్దు చేసే అంతవరకు పోరాడుతామని చెప్పి తెలిపారు. ఇటీవల కాలంలో 18వ లోకసభ ఎన్నికలు జరిగాయి ఈ సందర్భంగా అనేక మంది ఉద్యోగులని ఎన్నికల్లో పాల్గొన్నారని చెప్పి సస్పెన్షన్ చేయడం జరిగింది. ఈ రౌండ్ టేబుల్ సమావేశంలో ఎస్డబ్ల్యుఎఫ్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి యం.అయ్యపరెడ్డి, సిఐటియు జిల్లా అధ్యక్షులు కాలం సుబ్బారావు, ఎస్డబ్ల్యుఎఫ్ రీజనల్ కార్యదర్శి పి.శ్రీనివాసరావు, శ్రామిక మహిళా కార్యదర్శి పి.కల్పన, ఆల్ పెన్షనర్స్ రిటైర్డ్ అసోసియేషన్ జిల్లా అధ్యక్షులు జి.శేషయ్య, సిఐటియు నగర అధ్యక్షులు సిహెచ్ రాంబాబు జిల్లా నాయకులు అల్లడి సుబ్బారావు బ్రహ్మయ్య, మెడికల్ ఎంప్లాయిస్ యూనియన్ జిల్లా అధ్యక్షులు జి.నాగేశ్వరరావు తదితరులు సమావేశంలో పాల్గొన్నారు.

## ఒంగోలు చిల్డ్రన్ క్లబ్ సమ్మర్ క్యాంప్‌కు విశేష స్పందన

ఒంగోలు, మేజర్‌న్యూస్: నగరంలో ఒంగోలు చిల్డ్రన్ క్లబ్ ఆధ్వర్యంలో సమ్మర్ క్యాంపు 1వ రోజు గురజాడ గేయం, క్రాఫ్టింగ్ నేర్చుకున్నారు. 50 మంది విద్యార్థులు పాల్గొన్నారు. ఒంగోలు ఎల్బీజీ భవన్‌లో జరుగుతున్న



సమ్మర్ క్యాంపు మొదటి రోజు ఉత్సాహపురితంగా ప్రారంభమైంది. పాల్గొన్న విద్యార్థులు తమకు ఇష్టమైన క్రాఫ్టింగ్ తయారుచేసి ప్రదర్శించారు. తోటి విద్యార్థులకు తెలిసిన వాటిని మిగతా విద్యార్థులు తెలుసుకున్నారు. క్యాంపును వినోద్, రమాదేవి, జ్యోతి క్యాంపును పర్యవేక్షించారు. విద్యార్థుల్లో ఉన్న సృజనాత్మకతను వెలికి తీసి, విద్యార్థుల్లో సేవాభావాన్ని పెంచడం కోసం ఈ క్యాంపు ఉద్దేశం అన్నారు. ఎనిమిది రోజులు పాటు జరిగే క్యాంపులో వివిధ రకాల నిపుణులు విద్యార్థులకు కొత్త, కొత్త విషయాలను తెలియజేస్తారని తెలిపారు. రెండవ రోజున సైన్స్‌తో సరదాగా మ్యాజిక్ వంటి క్లాసును మ్యాజిక్ రామన్ విద్యార్థులకు నేర్పుతారని తెలిపారు.

## అవాంఛనీయ సంఘటనలకు పాల్పడితే కఠిన చర్యలు

### - సీఐ పాండుగంగారావు

కొండపి, మేజర్‌న్యూస్: శాంతి భద్రతలకు విఘాతం కల్గించేటువంటి అవాంఛనీయ సంఘటనలకు పాలపడితే కఠిన చర్యలు తప్పవని కొండపి సర్కిల్ ఇన్స్పెక్టర్ పాండురంగారావు హెచ్చరించారు. జిల్లా ఎస్‌పి గరుడ సుమిత్ సునీల్ ఆదేశాల మేరకు శనివారం కొండపి పట్టణం తో పాటు, పలు ప్రాంతాలో పోలీస్ కవాతు నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా కార్డెన్ సెర్చ్ నిర్వహించి ఎటువంటి ధ్రువ పత్రాలు లేని 20 వాహనాలను స్వాధీనం చేసుకున్నారు. ఈ సందర్భంగా సీఐ మాట్లాడుతూ, ఎన్నికల నేపథ్యంలో ప్రజలు గొడవలకు పాలపడవద్దన్నారు. కౌంటింగ్ పూర్తి అయ్యేవరకు ప్రశాంత వాతావరణంలో ప్రజా జీవనం ఉండాలని సూచించారు. కాదని గొడవలు సృష్టిస్తే పోలీస్ చర్యలు తప్పవన్నారు. కార్యక్రమంలో సర్కిల్ పరిధిలోని పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.










## పలు కార్యక్రమాలలో పాల్గొన్న ఎమ్మెల్యే గొట్టిపాటి రవికుమార్

పంగులూరు, మేజర్ న్యూస్: అద్దంకి శాసనసభ్యులు గొట్టిపాటి రవికుమార్ మండలంలోని పలు గ్రామాల్లో పర్యటించి కార్యక్రమాల్లో పాల్గొన్నారు. మండలంలోని కల్లంవారి పాలెం గ్రామంలో లేరు దానియేలు కుమారుడు అనిల్ వివాహం సందర్భంగా హాజరై శుభాకాంక్షలు తెలిపారు. కల్లంవారిపాలెం గ్రామంలోనే వాలేరు పెద బోడెయ్య కాలికి శస్త్ర చికిత్స చేయించుకుని విశ్రాంతి తీసుకుంటుండగా వారి నివాసానికి వెళ్లి పరామర్శించి ఆరోగ్య పరిస్థితి గురించి అడిగి తెలుసుకున్నారు. తెలుగుదేశంపార్టీ నేత యర్రం శ్రీనివాస రెడ్డి అనారోగ్యంతో బాధపడుతుండటంతో ఎమ్మెల్యే గొట్టిపాటి రవికుమార్ వారి గృహానికి వెళ్లి పరామర్శించారు. ఈ కార్యక్రమంలో మండల నాయకులు కుక్కపల్లి ఏడుకొండలు, ఆదిరెడ్డి, సిద్ధారెడ్డి, పలువురు నాయకులు ఉన్నారు.

## వైభవంగా శ్రీరామస్వామి తిరునాళ్ళు

టంగుటూరు, మేజర్‌న్యూస్: మండల కేంద్రమైన టంగుటూరులో శనివారం రాత్రిశ్రీ రామస్వామి తిరునాళ్ల వైభవముగా కన్నులు పండుగ జరిగింది. టంగుటూరులోని ముదిరాజ్ పాలెంలో వేంచేసియున్న శ్రీరామస్వామి తిరునాళ్ల ముదిరాజ్ సంఘం ఆధ్వర్యంలోవైభవముగా నిర్వహించారు. ముదిరాజుల ఇలా వేల్పు అయినా శ్రీరామ స్వామికి ఆనవాయితీగా ఎన్నో సంవత్సరాలుగా ముదిరాజులు శ్రీ రామ స్వామి తిరునాళ్ల జరుపుతూ ఉన్నారు. ముదిరాజులుతమ జీవన భృతి అయిన





చేపలు వేటకు వెళ్లే సమయంలో తమ ఇష్ట దేవుడు అయినా శ్రీరామచంద్రునికి ప్రార్థించి వేటకు వెళ్లి తిరిగి క్షేమంగా గృహాలకు వచ్చేవారు. సంవత్సరం అంతా శ్రీరామచంద్రుడు తమను కాపాడుతున్నందున ముదిరాజులు తమకుల దైవము అయిన శ్రీరామునికి శ్రీరామనవమి సందర్భంగా రామస్వామి తిరునాళ్లఅంగరంగ వైభవంగా నిర్వహిస్తారు. శనివారం ఉదయం రామస్వామికి ప్రత్యేక పూజలు నిర్వహించి అఖండ జ్యోతి వెలిగించారు. ఈ సందర్భంగా భక్తులు హారతులు అందు కున్నారు. మొక్కుబడును తీర్చుకునే భక్తులు భారీ సంఖ్యలో టెంకాయలను కొట్టిస్వామివారికి



మొక్కు బడును తీర్చు కున్నారు. అనంతరం రాత్రికి విద్యుద్ధీకరణతో అతి సుందరంగా తీర్చిదిద్దిన గుమ్మటంలో శ్రీరామచంద్రుని ఉత్సవ విగ్రహాన్ని ఏర్పాటుచేసిగ్రామంలో ఊరేగిం చారు. శ్రీ రామస్వామి తిరుణాల సందర్భంగా నిర్వాహకులు భక్తులకు కను విందు కలిగించే రీతిగావిచిత్ర వేషధారణ, నెమలి ఆట,పలు సాంస్కృతిక కార్యక్రమాలను ఏర్పాటు చేశారు. జిల్లాలోని పలు గ్రామాల నుండిభక్తులు అధిక సంఖ్యలోపాల్గొనిశ్రీరామ స్వామికి ప్రత్యేక పూజలు నిర్వహించిశ్రీరాముని కృపకు పాత్రులైనారు. తిరునాళ్ల సందర్భంగా టంగుటూరు పురం సెంటర్లో వివిధ రకాల అంగళు ఏర్పాటు చేయడంతో పురం సెంటర్ అంతాపండుగ వాతావరణ తో సందడి సందడిగా నెలకొంది.టంగుటూరు గ్రామానికి శ్రీరామ స్వామి తిరునాళ్ల సందర్భంగాబంధువులు, దూర ప్రాంతాలనున్న కుటుంబ సభ్యులు ఇళ్లకు రావటంతో టంగుటూరు అంతా పండగ వాతావరణం నెలకొంది. ఎలాంటి గొడవలు జరగకుండాపోలీసులు ముందస్తు భద్రతలను చేపట్టారు.

## ఎన్నికల కౌంటింగ్ సందర్భంగా అల్లర్లు సృష్టిస్తే కఠిన చర్యలు

పొదిలి మేజర్ న్యూస్ :జిల్లా ఎస్పీ ఆదేశాల మేరకు శనివారం రాజుపాలెం సీఐ మల్లికార్జున రావు నేతృత్వంలో కార్డెన్ సెర్చ్ నిర్వహించారు. ఈ సందర్భంగా కొనకనమిట్ల ఎస్సై మాధవరావు, తర్లుపాడు సుధాకర్, పొదిలి



ఎస్ఐ జి కోటయ్య అణువులు క్షుణ్ణంగా పరిశీలించి అనుమానితంగా ఉన్న 5 వాహనాలను సీజ్ చేశారు. అనంతరం గ్రామంలో గ్రామస్తులతో సమావేశం నిర్వహించారు. ఎన్నికల కౌంటింగ్ సందర్భంగా గ్రామాల్లో అలజడులు సృష్టిస్తే ఉపేక్షించేది లేదన్నారు. ఎన్నికల కోడ్ అమలులో



ఉన్నందున కౌంటింగ్ రోజు అనుమతులు లేకుండా సభలు, సమావేశాలు ఎలాంటి విజయోత్సవ ర్యాలీలు నిర్వహించకూడదని సిఐ మల్లికార్జున రావుతెలిపారు. అందుకు విరుద్ధంగా ఎవరైనా ప్రవర్తిస్తే అట్టి వారిపై శాఖా పరమైన చర్యలు తీసుకోవడం జరుగుతుందని ఆయన హెచ్చరించారు. కార్యక్రమంలో పోలీసు సిబ్బంది పాల్గొన్నారు.

## జనవిజ్ఞాన వేదిక రాష్ట్ర స్థాయి శిక్షణా తరగతులు ప్రారంభం

ఒంగోలు, మేజర్‌న్యూస్: నగరంలోని గద్దలగుంట మహిళా భవన్ నందు జనవిజ్ఞాన వేదిక రాష్ట్రస్థాయి శిక్షణా తరగతులు ఉదయం 9గంటలకు ప్రారంభం అయ్యాయి. ఈ శిక్షణా కార్యక్రమం నందు చిత్తూరు, నెల్లూరు, ప్రకాశం, బాపట్ల, గుంటూరు జిల్లాల నుండి 40 మంది హాజరయ్యారు. ఈ కార్యక్రమంలో జెవివి జాతీయ గౌరవ అధ్యక్షులు డాక్టర్ బ్రహ్మారెడ్డి వివిధ అంశాలపై మాట్లాడారు. శాస్త్రీయ దృక్పథం నిత్య జీవితంలో ఉపయోగాలు, ఆరోగ్యం విద్య వంటి అంశాలపై అవగాహన కల్పించారు. డాక్టర్ కొల్లా నాగేశ్వరావు జీవన శైలి మార్పులు అనే అంశంపై శిక్షణా ఇచ్చారు. వ్యాయామం, ఆహారం, నిద్ర, సంతోషం జీవన శైలి మార్చుకోవడానికి దోహదపడతాయన్నారు. జెవివి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి గోపాల్ నాయక్




మూఢనమ్మకాలు, మాజిక్‌పై శిక్షణా ఇచ్చారు. ఈ కార్యక్రమంలో ప్రకాశం జిల్లా జెవివి నాయకులు కొల్లా మధు, కంచర్ల వెంకటేశ్వర్లు, ధనుంజయ, మీనా, చిన్నాజి, అడుసుమల్లి రంగారావు తదితరులు పాల్గొన్నారు.

## కౌంటింగ్‌కు ఏర్పాట్లు పూర్తి

### - ఆర్‌వో ఆరవ కుమార్

కొండపి, మేజర్‌న్యూస్: త్వరలో జరగనున్న ఎన్నికల కౌంటింగ్‌కు సంబంధించి ఏర్పాట్లు పూర్తి అయ్యిన్నట్లు ఆర్‌వో ఆరవ కుమార్ తెలిపారు. శనివారం స్థానిక ఆర్‌వో కార్యాలయంలో ఆర్‌వో పోటీలోని అభ్యర్థులతో సమావేశం అయ్యారు. ఈ సందర్భంగా ఆర్‌వో మాట్లాడుతూ మొత్తం 21 రౌండ్‌లలో కౌంటింగ్ జరుగుతుందని అన్నారు. దానికి గాను 14 టేబుల్స్ ఏర్పాటు చేయడం జరుగుతుందని ఆయన అన్నారు. అదే విధంగా స్ట్రాంగ్ రూమ్‌లను పరిశీలించిన్నట్లు చెప్పారు.



ముడంచేలా భద్రత వ్యవస్థ మధ్య భద్రంగా ఉన్నాయని చెప్పారు. అలాగే పోస్టల్ బ్యాలెట్ బాక్సులు భద్రంగా ఉన్నట్లు తెలిపారు. అంతే కాక ఏజెంట్‌ల వివరాలు, కౌంటింగ్ ప్రక్రియ, తదితర అంశాలను చర్చించారు. కార్యక్రమంలో ఏఈ ఆర్‌వో కిరణ్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

## ఆర్‌వోకి ఆమంచి మాట్లాడిన వీడియోలు అందజేత

చీరాల, మేజర్ న్యూస్: దళితులను దూషించిన విషయమై తాము సేకరించిన ఆధారాలను దళిత సంఘాల నాయకులు ఆర్‌వో సూర్యనారాయణరెడ్డికి అందజేశారు. స్థానిక ఆర్డీవో కార్యాలయంలో దళిత సంఘాల నాయకులు శనివారం ఆర్‌వో సూర్య నారాయణ రెడ్డిని కలుసుకుని సంబంధిత వీడియోలను, ఫోటోలను అందజేశారు. ఈ సందర్భంగా దళిత సంఘాల నాయకులు మాట్లాడుతూ ఆమంచి కృష్ణమోహన్ ఒకప్పుడు ఎస్సీ ఓట్లతో గెలిచి, ఎస్సీ నాయకులతో, అధికారులతో పనులు



చేయించు కుని, ఇప్పుడు అదే దళితులను దుర్భాషలాడుతున్నారని మండిపడ్డారు. పేద బడుగు బలహీన వర్గాలలో ఉన్న డీఎస్పీ బేతపూడి ప్రసాద్ వంటి ఉత్తమ అధికారలపై అనుచిత వ్యాఖ్యలు చేసి ఆమంచి ఎస్సీ, ఎస్టీ మైనార్టీ సామాజిక వర్గాల వారిని కించపరుస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. దళితులను దుర్భాలాడే సంఘటనలు పునరావృతం కాకుండా ఆమంచిపై చట్టపరమైన చర్యలు తీసుకోవాలని దళిత సంఘాల నాయకులు కోరారు. ఈ కార్యక్రమంలో కంచర్ల చిట్టిబాబు, గోసాల సుధాకర్, సురేష్, సల్లూరి సత్యానందం, వాసిమల్ల వాసు, యాతం మేరిబాబు తదితర దళిత సంఘాలు, ప్రజాసంఘాల నాయకులు పాల్గొన్నారు.

## షుగర్‌ను నియంత్రించడమే ఆరోగ్యం

చీరాల, మేజర్ న్యూస్: మనం సంపూర్ణ ఆరోగ్యంగా ఉండాలంటే షుగర్‌ను నియంత్రించడమే ఆరోగ్యం అని ప్రముఖ వైద్య నిపుణుడు డాక్టర్ నవీన్‌కుమార్ సూచించారు. రోటరీ క్లబ్ క్షీరపురి సహకారంతో శనివారం స్థానిక శ్రీకామాక్షి కేర్ హాస్పటల్‌లో షుగర్ మరియు కంటి శుక్లాల ఉచిత వైద్య శిభిరాన్ని హాస్పటల్ అధినేత తాడివలస దేవరాజు ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ సందర్భంగా వైద్య నిపుణులు డాక్టర్ నవీన్ కుమార్ మరియు సీనియర్ ఆత్మలిక్ ఆఫీసర్ డాక్టర్ తాడివలస కుమార్ లు 66 మందికి ఉచితంగా వైద్య పరీక్షలు నిర్వహించి, రక్త పరీక్షలు చేసి, ఉచితంగా మందులు కూడా అందజేసి, అవసరమైన సూచనలు, సలహాలు అందజేశారు. ఈ కార్యక్రమంలో క్లబ్ అధ్యక్ష, కార్యదర్శులు నన్నపనేని రామకృష్ణ, బాచిన నాగమల్లేశ్వరరావు, అడ్డగడ్డ మల్లిఖార్జునరావు, రావి రమణారావు, మన్నెం వెంకటేశ్వర్లు, జీఎం తాడివలస సురేష్, వైద్య సిబ్బంది ఉన్నారు.



# నేటి నుండి ఆంధ్రకేసరి యూనివర్సిటీ డిగ్రీ మూల్యాంకనం

ఒంగోలు, మేజర్‌న్యూస్: ఆంధ్రకేసరి యూనివర్సిటీ సంబంధించిన మొదటి సంవత్సరం రెండువ సెమిస్టర్ సంబంధించిన మూల్యాంకనం స్థానిక డిఎస్ ప్రభుత్వ మహిళా డిగ్రీ కళాశాలలో ఈనెల 26 ఆదివారం ఉదయం 9 గంటల నుండి సాయంత్రం 5 గంటల వరకు జరుగుతుందని క్యాంప్ ఆఫీసర్ అయిన డాక్టర్ డి.కళ్యాణి ఒక్క ప్రకటనలో తెలియజేశారు. మొదటి సంవత్సరం రెండువ సెమిస్టర్‌కు సంబంధించిన ఇంగ్లీషు, తెలుగు, సంస్కృత, హిందీ, ఎకనమిక్స్, కామర్స్, మాథ్స్ జుయాలజీ, కెమిస్ట్రీ, కంప్యూటర్స్ సబ్జెక్టుల పేపర్లు కూడా మూల్యాంకను మొదలవుతాడని క్యాంప్ ఆఫీసర్ డాక్టర్ కళ్యాణి ఒక ప్రకటనలో తెలియజేశారు. అయితే పొదిలి, దర్శి, అద్దంకి, ఒంగోలు ప్రాంత యందు ప్రభుత్వ, ఎయిడెడ్, ప్రైవేట్ కళాశాల అధ్యాపకులు అందరూ తమ రిలీవింగ్ తప్పనిసరిగా తీసుకొనిరావాలని, అందరూ హాజరు కావలసిందిగా క్యాంప్ ఆఫీసర్ ఒక ప్రకటనలో తెలియజేశారు. రిలీవింగ్ ఆధారంగా యూనివర్సిటీ వాళ్ళు పంపిన జాబితా ప్రకారంగా పేపర్లు ఇవ్వబడును. ముందు వచ్చిన వాళ్ళకి ప్రాధాన్యత ఇవ్వబడును.

# సబ్ జైల్ ఆకస్మిక తనిఖీ

గిద్దలూరు, మేజర్‌న్యూస్: పట్టణంలోని సబ్ జైల్‌ను అడిషనల్ జూనియర్ సివిల్ జడ్జి బి.మేరీ సారా దానమ్మ ఆకస్మికంగా తనిఖీ చేశారు. క్షణికావేశంలో చేసే తప్పులకు మీరు జైల్ శిక్షను అనుభవించడమే కాక సమాజంలో మీరు సరిగా ఇమడలేరని, మీ కుటుంబ సభ్యులు కూడా



ఇబ్బందులు పడుతారని తెలిపారు. సమాజంలోనికి వెళ్లిన తర్వాత జాగ్రత్తగా ఉండాలని, ఇక మీదట తప్పులు చేయవద్దని కోరారు. ఖైదీలకు అందుతున్న ఆహార పదార్థాల గురించి, వైద్య సదుపాయాల గురించి జైల్ అధికారులను అడిగి తెలుసుకున్నారు. ఆహార పదార్థాలను, స్టోర్ రూమ్‌ను, పరిసరాలను పరిశీలించారు. న్యాయవాదిని నియమించుకోలేని ఖైదీలకు మండల న్యాయసేవాధికార సంస్థ తరుపున ఉచితంగా న్యాయవాదిని ఏర్పాటు చేస్తామని తెలిపారు. అంతర్జాతీయ తప్పిపోయిన పిల్లల దినోత్సవం సందర్భంగా జడ్జి జైల్ అధికారులకు మీకు ఎక్కడైనా తప్పిపోయిన, అనాథ పిల్లలు కనిపిస్తే మా మండల న్యాయ సేవాధికార సంస్థకు తెలియజేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో జైల్ సూపరింటెండెంట్ లింగారెడ్డి, న్యాయవాది ఎం.పిచ్చయ్య యాదవ్, పారా లీగల్ వాలంటీర్ అద్దంకి మధుసూధనరావు పాల్గొన్నారు.

## 29 నుండి జిల్లా స్థాయి టెన్నిస్ బాల్ క్రికెట్ పోటీలు

దర్శి మేజర్ న్యూస్: దర్శి జనసేన నాయకులు గరికపాటి వెంకట్ ఆధ్వర్యంలో ఈ నెల 29 నుండి ఎస్. ఆర్ లేవన్ సార్థ్యం లో జిల్లా స్థాయి టెన్నిస్ బాల్ క్రికెట్ టోర్నమెంట్ నిర్వహించనున్నట్లు నిర్వాహకులు తెలిపారు. ముండ్లమూరు మండలం లోని వేంపాడు గ్రామం లో ఈ పోటీ లని నిర్వహించనున్నుట్లు తెలిపారు. మొదటి బహుమతి 25,116 లను మేదరమెట్ల అజయ్ అందించనున్నారని, రెండొవ బహుమతి ని జిల్లా తెలుగు యువత నాయకులు బేతపూడి రామారావు, మూడోవ బహుమతిని 10,116 మాజీ ఆర్మీ ఉద్యోగి రాగిపిండి నాగేశ్వరరెడ్డి అందచేస్తారని తెలిపారు. పోటీలో పాల్గొనే క్రీడాకారులు 600 రూపాయలు ఎంట్రీ పీజు చెల్లించాలని కోరారు. క్రీడాకారులు కు టీ షర్ట్ లను గ్రామ సర్పంచ్ వద్దిపోగు గురవయ్య అందచేస్తారని నిర్వాహకులు తెలిపారు.

# అర్బన్ కాలనీలో కార్డెన్ సెర్చ్

గిద్దలూరు, మేజర్‌న్యూస్: పట్టణంలోని అర్బన్ కాలనీలో శనివారం గిద్దలూరు అర్బన్ సీఐ సోమయ్య ఆధ్వర్యంలో కార్డెన్ సర్చ్ నిర్వహించారు. ఈ కార్డాన్ సెర్చ్‌లో సరైన ధ్రువపత్రాలు లేని ఐదు ద్విచక్ర వాహనాలను స్వాధీనం చేసుకున్నామని సీఐ సోమయ్య వెల్లడించారు. 2024 అసెంబ్లీ ఎన్నికల ఓట్ల లెక్కింపు సందర్భంగా ఎక్కడ



ఎటువంటి అల్లర్లకు గొడవలకు తావు లేకుండా ముందస్తు జాగ్రత్తగా కార్డెన్ సర్చ్ నిర్వహిస్తున్నామని సీఐ సోమయ్య తెలిపారు. ఈ కార్డాన్ సెర్చ్‌లో పోలీసు సిబ్బంది పాల్గొన్నారు.

# రాష్ట్ర స్థాయి నాటక పోటీల కరపత్రాలు ఆవిష్కరణ

ఒంగోలు, మేజర్‌న్యూస్: తెలుగువారి ఆరాధ్య దైవం నందమూరి తారక రామారావు 101వ జయంతిని పురస్కరించుకుని ఈ నెల 28వ తేదీ నుంచి 31వ తేదీ వరకు కొప్పోలులో రాష్ట్రస్థాయి నాటక పోటీలు నిర్వహించనున్నారు. కొప్పోలు కళాపరిషత్ 6వ వార్షికోత్సవాలను పురస్కరించుకుని కొప్పోలు కల్చరల్ అండ్ స్పోర్ట్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ఈ పోటీలను నిర్వహించనున్నారు.



అసోసియేషన్ అధ్యక్షుడు కాట్రగడ్డ రఘుపతి, గౌరవ అధ్యక్షుడు డాక్టర్ సాదినేని సురేష్ బాబుల నేతృత్వంలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో అసోసియేషన్ సభ్యులు పలువురు కళాభిమానుల సమక్షంలో శనివారం నాటక పోటీలకు సంబంధించిన కరపత్రాలను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా అసోసియేషన్ సభ్యులు మాట్లాడుతూ, కళలను ఆదరించాల్సిన అవసరం ఉందన్నారు. ఆంధ్రుల అభిమాన నటుడు ఎన్టీఆర్ జయంతి సందర్భంగా ఈ నాటకపోటీలు నిర్వహించడం ఎంతో గర్వకారణంగా ఉందన్నారు. ఆ మహనీయుని స్మరిం చుకుంటూ పోటీలు నిర్వహిం చడం మనం ఆయనకు ఇచ్చే నివాళి అన్నారు. రాష్ట్రవ్యాప్తంగా ఉన్న కళాభిమానులు, కళాకారులు, నాటక ప్రియులు అందరూ విచ్చేసి ఈ నాటక పోటీలను తిలకించ వలసినదిగా కోరారు. ప్రతి రోజూ కొప్పోలులోని కళావేదికపై ప్రతిరోజూ రాత్రి 8గంటల నుంచి 12 గంటల వరకు పోటీలు జరుగుతాయని నిర్వాహకులు తెలిపారు. ఈ కార్యక్రమంలో అధ్యక్షులు కాటగడ్డ రఘు, ప్రధాన కార్యదర్శి ఈతర బలరామయ్య, బిజెపి నాయకులు బొద్దులూరి ఆంజనేయులు, టిడిపి జిల్లా మహిళా అధ్యక్షురాలు రావుల పద్మజ, సూర్యశ్రీ చారిటబుల్ ట్రస్ట్ వ్యవస్థాపకులు మండల మురళీకృష్ణ, ఎన్టీఆర్ కల్చరల్ అసోసియేషన్ అధ్యక్షులు సుదనగుంట వెంకటేశ్వర్లు, దుగ్గినేని వెంకట్రావు, పల్లపు వెంకట్, కోటేశ్వరరావు, గార్లపాటి శ్రీనివాసరావు తదితరులు పాల్గొన్నారు.

# జాతీయిస్థాయి త్రో వాలీబాల్ పోటీలకు చందలూరు విద్యార్థి ఎంపిక

దర్శి, మేజర్‌న్యూస్: మండలంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో 9వ తరగతి చదువుచున్న ఎర్రగుంట్ల బ్రెట్లి జాతీయ స్థాయి త్రో బాల్ పోటీలకు ఎంపిక అయినట్లు హెచ్.యం.జి గురు ప్రసాద్, పిడి సోము అంజిరెడ్డి తెలిపారు. ఈ నెల 22వ తేదీ జరిగినటువంటి సెలెక్షన్‌లో బాస్కెట్ బాల్‌లో చెందలూరు స్కూలుకు చెందిన ఎర్రగుంట్ల బ్రెట్లీ 9వ తరగతి విద్యార్థి బాస్కెట్ బాల్‌లో జాతీయస్థాయి టీంకు ఎంపిక అయ్యాడు. ఈ నెల 28, 29, 30, 31 తేదీల నాడు పంజాబ్‌లోని పటియాల జరిగే జాతీయ టీం






పాల్గొని ఆడతాడు అని తెలిపారు. విజయవాడ నుండి 26వ తేదీ బయలుదేరి అక్కడికి 28 చేరుకుంటారు ఎంపిక అయిన విద్యార్థికి పాఠశాల ప్రధానోపాధ్యాయులు జి.గురు ప్రసాద్, పాఠశాల ఉపాధ్యాయిని ఉపాధ్యాయులు, పాఠశాల సిబ్బంది, గ్రామస్థులు అభినందించారు. జాతీయ స్థాయిలో బాగా ఆడి పాఠశాలకి జిల్లాకి రాష్టానికి మంచి పేరు తేవాలని ఆకాంక్షించారు పాఠశాల పిడి సోము అంజిరెడ్డి, హెచ్‌యం గురు ప్రసాద్, విద్యార్థులు కోరారు.

# జిల్లా గ్రంథాలయంలో కొనసాగుతున్న వేసవి శిక్షణా శిబిరం

ఒంగోలు, మేజర్‌న్యూస్: నగరంలోని జిల్లా గ్రంథాలయంలో వేసవి శిక్షణా శిబిరంలో భాగంగా శనివారం పుస్తక సమీక్ష, పుస్తక పఠనం, మ్యాథ్స్, లాజిక్ ఫజిల్స్, ఇంగ్లీష్ స్టోరీస్, స్పేర్ టైం యాక్టివిటీ, డ్యాన్స్, డ్రాయింగ్ తదితర కార్యక్రమాలను సి హెచ్.నంధాకర్ రావు, మంచికంటి వెంకటేష్, యస్.షిర్డీ సాయిరాం, జాలాది మోహన్, దాసరి లక్ష్మి ప్రసాద్, టి.రవీంద్ర, శిరీష (సృష్టి ఆర్ట్స్ అకాడెమీ) వారు నిర్వహించారు. ఈ



కార్యక్రమంలో ఉపగ్రంథపాలకురాలు బొమ్మల కోటేశ్వరి, జిల్లా గ్రంథాలయ సంస్థ కార్యదర్శి కాసు ఆదిలక్ష్మి, గ్రంథాలయ సిబ్బంది కె.సంపూర్ణమ్మ, డి.సందీప్, పి.ఇమ్మానుయేలు, యస్.అనిల్ బాబు, రిటైర్డు డిప్యూటీ కలెక్టర్ పి.పేరయ్య, పాఠకులు పాల్గొన్నారు.



# విజేతలకు బహుమతులు అందజేత

ఉలవపాడు, మేజర్‌న్యూస్: వేసవి విజ్ఞాన శిక్షణా తరగతుల్లో భాగంగా ఉలవపాడు శాఖా గ్రంధాలయంలో గ్రంథ పాలకుడు దాసరి కోటేశ్వరరావు ఆధ్వర్యంలో శనివారం పాఠశాల విద్యార్థులతో నీతికథలు, విజ్ఞానాన్ని అందించే పుస్తకాలు చదివించిన అనంతరం క్యారమ్స్, చెస్, మ్యూజికల్ ఛైర్స్ ఆటలు జరిపించారు. 10రోజుల పాటు జరిగిన వివిధ రకాల పోటీల్లో గెలుపొందిన విజేతలకు సుమారు 150 బహుమతులను స్వర్గీయ దేవరపల్లి వెంకట కృష్ణారెడ్డి జ్ఞాపకార్థం వారి కుమార్తె కోటిరెడ్డి సుచరితా రెడ్డి బహుమతి దాతగా నిలిచి విద్యార్థులకు బహుమతులు అందజేశారు. బహుమతులు అందజేసిన దాతకు గ్రంధపాలకుడు హృదయ పూర్వక ధన్యవాదాలు తెలిపారు.

# రోటరీ ఆధ్వర్యంలో వృద్ధులకు అన్నదానం

అద్దంకి, మేజర్‌న్యూస్: రోటరీ క్లబ్ ఆఫ్ సింగరకొండ ఆధ్వర్యంలో సింగరకొండ శ్రీరామ వృద్ధుల ఆశ్రమంలోనికి వృద్ధులకు అన్నదాన కార్యక్రమాన్ని శనివారం నిర్వహించారు. పాటిబండ్ల వెంకటేశ్వర్లు 35 వ వర్ధంతి సందర్భంగా వారి కుమారుడు పాటిబండ్ల రంగారావు (క్రాంతి సైకిల్



షాప్ ) సౌజన్యము తో అన్నదాన కార్యక్రమం ఏర్పాటు చేయడం జరిగినదని ఆశ్రమం నిర్వాహకులు రావూరి రంగయ్య తెలిపారు.35 సంవత్సరాలనుండి తండ్రి జ్ఞాపకార్థం రంగారావు ఇటువంటి సేవా కార్యక్రమాలు చేయటం అభినందించవలసిన విషయమని దేవపాలన పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో రోటరీ సెక్రటరీ చప్పిడి వీరయ్య, ఉపాధ్యక్షులు మలాది శ్రీనివాసరావు, సహాయ గవర్నర్ అద్దంకి లేవి ప్రసాద్, రోటరీ సభ్యులు, షేక్ మొహమ్మద్ రఫీ, పసుపులేటి ఆంజనేయులు, అళహరి హరి ప్రసాద్, తమ్మన శ్రీనివాసరావు,ఉరిటి వేంకట శ్రీనివాసరావు,రంగారావు దంపతులు పాల్గొన్నారు. కార్యక్రమం అనంతరం, రంగారావు దంపతుల్ని రోటరీ సభ్యులు శాలువా, జ్ఞాపిక తో సత్కరించారు.

# వైసీపీదే తిరిగి అధికారం: కొండా శివప్రసాద్ రెడ్డి



వేమూరు(భట్టిప్రోలు), మేజర్‌న్యూస్: రాష్ట్రంలో వైయస్ జగన్మోహన్ రెడ్డి నేతృత్వంలో వైసిపి ప్రభుత్వం అధికారం చేపడుతుందని వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర కార్యదర్శికొండా శివప్రసాద్ రెడ్డి దీమా వ్యక్తం చేశారు.శనివారం వేమూరు లో విలేకరుల సమావేశంలో మాట్లాడు తూ గడచిన ఐదేళ్ల కాలంలో ముఖ్య మంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డి పాల నలో ప్రతి కుటుంబానికి లబ్ది చేకూరింది అన్నారు. జగన్మోహన్ రెడ్డి ప్రభుత్వంలో లబ్ది పొందిన ప్రతి కుటుంబం వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ తిరిగి అధికారంలోకి రావాలని ఆకాంక్షతో ఓట్లు వేశారన్నారు. మహిళలు జగన్మోహన్ రెడ్డి ప్రభుత్వా నికి పూర్తిగా అండదండలు అందిం చారని, జరిగిన ఎన్నికల్లో మహిళా ఓటర్లు మాత్రమే గెలుపు ఓటములను నిర్ణయి స్తారన్నారు.రాష్ట్రవ్యాప్తంగా మహిళా ఓట్లు అధిక శాతం పోలయ్యాయని మహిళా ఓట్లతో జగన్మోహన్ రెడ్డి తిరిగి అధికారం చేపట్టడం ఖాయమని శివ ప్రసాద్‌రెడ్డి దీమా వ్యక్తం జేశారు. వేమూరు నియోజకవర్గం లో వైసిపి అభ్యర్థి వరికూటి అశోక్ బాబు,కొద్దికాలంలోనే నియోజకవర్గ ప్రజలకు చేరువై నియోజకవర్గ ప్రజల మద్దతు పొందారని ఆయన పేర్కొన్నారు.అశోక్ బాబు వేమూరు నియోజ కవర్గం నుంచి భారీ మెజార్టీ తో విజయం సాధిస్తారని తెలియజేశారు.సమావేశంలో పార్టీ నాయ కులు ఉయ్యూరు అప్పిరెడ్డి,విష్ణుమొలకల వెంకట రెడ్డియ్య, తదితరులున్నారు.

## ఆహ్లాదకరంగా పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమావేశం



భట్టిప్రోలు,మేజర్‌న్యూస్: భట్టిప్రోలు మండలం ఐలవరం గ్రామ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో 2001-02 విద్యాసంవత్సరంలో పదవ తరగతి విద్యను అభ్యసిం చిన అప్పటి విద్యార్థులు పాఠశాల ఆవరణలో, ఆహ్లాద కర వాతావరణం లో ఆత్మీయ సమావేశాన్ని నిర్వహిం చారు. 23 సంవత్సరాలకు పూర్వం ఈ పాఠశాలలో విద్య ను అభ్యసించి,దేశ విదేశాలలో స్థిరపడిన,అప్పటి విద్యా ర్థులు తాము చదివిన పాఠశాలకు కుటుంబ సభ్యు లతో కలసి ఈ సమ్మేళనానికి విచ్చేశారు. ఒకరి నొకరు ఆప్యా యంగా పలకరించుకుంటూ, గతస్మృతుల ను నెమరు వేసుకుని, ఒకరినొకరు కరచాలన, ఆలింగనం చేసుకు న్నారు.అనంతరం జరిగిన సభలో ఒకరినొకరు పరిచ యం చేసుకుంటూ,కుటుంబ సభ్యుల వివరాలను తెలి యపరిచారు.పలువురు పాఠశాల అభివృద్ధికి తమ వంతు సహకారం అందిస్తామని తెలిపారు.అనంతరం పాఠశాల ప్రధానోపాధ్యాయులు మాచర్ల మోహనరావు ను,అప్పటి ఉపాధ్యాయులు కనపర్తి నిరీక్షణరావును, తదితర ఉపాధ్యాయులను పూర్వ విద్యార్థులు సత్కరిం చారు.

## ప్రముఖ పాత్రికేయులు అల్లా బక్షి సంతాప సభ



బాపట్ల టౌన్, మేజర్‌న్యూస్: సీనియర్ పాత్రికేయుడు, రచయిత, నటుడు, దర్శకుడు, ఆకాశవాణి నటుడు షేక్ అల్లా బక్షి మరణం బాపట్ల పత్రిక, సాహిత్య రంగానికి తీరని లోటు అని ప్రముఖ న్యాయవాది, సాహితీవేత్త, నటులు జనాబ్ షేక్ జమ్రుద్ భాష అన్నారు. ఆయన న్యాయ సలహా కార్యాలయంలో శనివారం అల్లా బక్షి చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా భాషా మాట్లాడుతూ బక్షి,ఆనంద్ బక్షి అనే కలం పేరుతో తీరం చేరని కెరటాలు, చైర్మన్ చంద్రయ్య, సంఘర్షణ, వెలుగునీడలు, జీవన పోరాటం, కార్మికులారా ఏకంకండి వంటి అభ్యుదయ నాటికలు, నాటకాలు రచించి తెలుగు రంగస్థలానికి ఎనలేని సేవ చేశారని కొనియాడారు. సాహితీ భారతి అధ్యక్షులు రావూరి నరసింహ వర్మ మాట్లాడుతూ వీరి నాటికలు ఆకాశవాణిలో కూడా ప్రసార అయ్యాయని, వివిధ భాషలలో కూడా అనువదించబడి ఎన్నో బహుమతులు పొందాయని అన్నారు. సినీ నటుడు షేక్ సయ్యద్ పీర్ మాట్లాడుతూ ప్రజాశక్తి,ఈనాడు, విజ యప్రభ, ఈటీవీ, ఈటీవీ2, మా కేబులు, ఎన్టీవీ చానల్స్ లో కూడా రిపోర్టర్ గా పనిచేసి పత్రిక, టీవీ రంగాలలో కూడా ఎనలేని సేవలు అందించారు. అబ్దుల్ కలాం ఫౌండేషన్ అధ్యక్షుడు పఠాన్ రాజేష్ మాట్లాడుతూ దాదాపు 30 సంవత్సరాలు పత్రికా రంగానికి, సాహిత్య రంగానికి, నాటక రంగానికి ఎనలేని సేవలు అందించారని కొనియాడారు. ఈ సభలో మహమ్మద్ ఖాన్, ఆదం షఫీ తదితరులు పాల్గొన్నారు. చరవాణి ద్వారా సంతాపం తెలియజేసిన వారు : ఉమారెడ్డి వెంకటేశ్వర్లు, ప్రముఖ రంగస్థలం నటులు కె ఎస్. టి.సాయి, ఊట్ల బుజ్జా చౌదరి, చీరాల గోవర్ధన్ రెడ్డి,అన్నం సతీష్ ప్రభాకర్, కోన రఘుపతి, వేగేశన నరేంద్ర వర్మ సంతాపాన్ని వ్యక్తం చేశారు.

## సీతారామచంద్రస్వామివారి ద్వితీయ వార్షిక వేడుకలు



కర్లపాలెం,మేజర్‌న్యూస్: కర్లపాలెం మం డలం నల్లమోతువారిపాలెంలో వేంచేసి యున్న శ్రీ సీతారామచంద్ర స్వామి ద్వితీయ వార్షికోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆలయ ప్రధాన అర్చకులు బండాత్మకూరు రమా కాంత్ శర్మ ఆధ్వర్యంలో సుప్రభాతం, పంచామృత అభిషేకం, పంచసూక్తసహిత రామగాయత్రిహోవనం,పూర్ణాహుతి, శాంతి కల్యాణం ,బాపట్ల వారిచే కోలాట ప్రదర్శన నిర్వహించారు. బాపట్ల ఉమ్మడి కూటమి ఎమ్మెల్యే అభ్యర్థి వేగేశన నరేంద్ర వర్మ ,స్థానిక ఎంపీటీసీ తాండ్ర సాంబశివరావు సీతారామచంద్రులను దర్శించుకొని పూజ కార్యక్రమంలో పాల్గొ న్నారు.బాపట్ల వారిచే కోలాట ప్రదర్శన నిర్వహించారు.అనంతరం భక్తులకు అన్న ప్రసాద వితరణ జరిగింది.ఈ కార్యక్రమంలో శ్రీమాన్ మేడూరి వెంకటకృష్ణ ఆచార్యులు ,ఏమినేని శివశంకరరావు,కేసాని శ్రీనివాసరావు, మన్నెం శివ నాగయ్య ,సూరగాని శివ ముత్యం ,ఏమినేని ఆంజనేయులు, గుడిపల్లి శ్రీనివాసరావు,పమిడిబోయిన వెంకయ్య ,సింహాద్రి వెంకట సత్యనా రాయణ తదితరులు పాల్గొన్నారు.



## మల్లవరం వెంకటేశ్వరస్వామికి శిద్దా రాఘవరావు ప్రత్యేక పూజలు



మద్దిపాడు, మేజర్‌న్యూస్: మండలంలోని మల్లవరం గ్రామంలోని ప్రముఖ పుణ్య క్షేత్రం శ్రీ వెంకటేశ్వర స్వామి వారి వార్షిక బ్రహ్మోత్సవాల సందర్భంగా శనివారం స్వామి వారిని మాజీ మంత్రి శిద్దా రాఘవరావు దర్శించు కొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఆలయ అర్చకులు నారాయణం వెంకటాచార్యులు శిద్దా రాఘవరావుకి ఆలయ మర్యాదలతో స్వాగతం పలికి వేద ఆశీర్వచనా లతో స్వామి వారి శేష వస్త్రాలు, తీర్థ ప్రసాదాలు అంద చేశారు. ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ మాజీ చైర్మన్ నారా నాగిరెడ్డి, ఆర్యవైశ్య నాయకులు పాల్గొన్నారు.

## బుద్ధుని బోధనలు అజరామరం



బాపట్ల టౌన్, మేజర్ న్యూస్: బుద్ధుని బోధనలను స్ఫూర్తిగా తీసుకొని కులమత అసమానతల నిర్మూలనకు యువత నడుం కట్టాలని జన చైతన్య వేదిక అధ్యక్షులు వి లక్ష్మణ్ రెడ్డి పిలుపునిచ్చారు. శనివారం స్థానిక వ్యవసాయ కళాశాల బి వి నాథ్ ఆడిటోరియంలో జరిగిన బుద్ధ జయంతి వేడు కలలో కళాశాల అసోసియేట్ డీన్ డాక్టర్ వి. శ్రీనివాసరావు అధ్యక్షతన వి లక్ష్మారెడ్డి ముఖ్యఅతిథిగా పాల్గొని మాట్లాడు తూ ప్రశ్నించే తత్వాన్ని విద్యార్థులు అలవర్చుకోవాలని ఆయన కోరారు. నేడు దేశంలో ఉన్న ఆర్థిక అసమానతల నిర్మూలనకు అందరం కృషి చేయాలని లక్ష్మణరెడ్డి చెప్పారు. కోరికలు తగ్గించుకొని, బుద్ధుడి మార్గాన్ని అందరూ అనుసరించాలని కోరారు. ప్రముఖ సైకాలజిస్ట్ డాక్టర్ ప్రత్యూష సుబ్బారావు మాట్లాడుతూ బుద్ధుని బోధనలు తరతరాలకు మార్గదర్శకాలని చెప్పారు. వాటిని ఆచరించి జీవితంలో రాణించవచ్చని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో విశ్రాంత ఆచార్యులు డాక్టర్ అరవింద్ ,పౌర సమాఖ్య అధ్యక్షులు డాక్టర్ కే విజయ కుమార్, విశ్రాంత అధ్యాపకులు జి శాంతారామ్, ఫోరం కార్యదర్శి డాక్టర్ పి సి సాయిబాబు తొలుత బుద్ధుని విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. తిరువీధుల శంకర ప్రసాద్, కోట వెంకటేశ్వర రెడ్డి, కరణం రవీంద్ర, అవుల వెంకటేశ్వర్లు, శంకర రావు, సుభాని పాల్గొన్నారు.

## వైభవంగా వీరాంజనేయ స్వామి వారి పల్లకి ఉత్సవం



వేమూరు(భట్టిప్రోలు)మేజర్‌న్యూస్: మండలంలోని జంపని గ్రామంలో వేంచేసియున్న శ్రీ వీరాంజనేయ స్వామి వారి దేవస్థానంలో నిర్వహిస్తున్న వార్షిక హనుమ జ్జయంతి ఉత్సవాల్లో భాగంగా శనివారం సువర్చలా సహిత వీరాంజనేయస్వామి వారి పల్లకి ఉత్సవాన్ని వైభవ ంగా నిర్వహించారు.ఏకాదశ దీక్షతో జరిగే కార్యక్రమాల్లో వైఖానస ఆగమశాస్త్ర ప్రకారం ఉత్సవ కైంకర్యాలు నిర్వహిస్తున్నారు.11 ఆలయ ప్రదక్షణలతో వేద పారాయణ నడుమ భక్తుల హరే రామ నామ సంకీర్తన మధ్య పల్లకి ఉత్సవం అత్యంత వైభవంగా జరిగింది. సమ్మెట బసవేశ్వరరావు దంపతులు ఉత్సవాన్ని నిర్వహిం చారు.అర్చకులు శ్రీనివాసమూర్తి ఆలయ పల్లకి ఉత్సవ విశిష్టతను భక్తులకు వివరించారు మూలవిరాట్ స్వరూప వీరాంజనేయ స్వామి వారికి సహస్ర అష్టోత్తర శతనామా లతో జాజిపూల అర్చన భక్తి శ్రద్ధలతో జరిపారు.

## కేంద్రంలో “ఇండియా”కూటమిదే అధికారం



వేమూరు(భట్టిప్రోలు) మేజర్‌న్యూస్: భార తదేశ సమైక్యతను, సమగ్రతను దెబ్బతీసిన భాజపా కు ఈ ఎన్నికల్లో పరాభం తప్పదని, కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో “ఇండియా” కూటమి దేశంలో అధి కారం చేపడుతుందని, రాహుల్ గాంధీ ప్రధాన మంత్రి పదవి చేపడ తారని బాపట్ల జిల్లా కాం గ్రెస్ పార్టీ బీసీ సెల్ అధ్యక్షులు యార్లగడ్డ గోపి తెలియజేశారు. శనివారం వేమూరులో విలేకరుల సమావేశం లో ఆయన మాట్లాడుతూ భాజపా పదేళ్ల పాల నలో చేసిన అభివృద్ధి శూన్యమని,దేశ ప్రజలను భాజపా నాయకులు మాయమాట లతో మోసం చేస్తున్నారని, మతా లు,కులాల మధ్య చిచ్చుపెట్టి పాలన సాగిస్తూ దేశ సమైక్య తను దెబ్బతీస్తున్న భాజపాకు ప్రజలు తగిన గుణపాఠం చెప్పేందుకు సిద్దంగా ఉన్నారని తెలిపారు.దేశంలో ప్రజాస్వా మ్యాన్ని కాపాడటా నికి రాహుల్ గాంధీ పాటుప డుతున్నారని, దానిలో భాగంగా కన్యాకుమారి నుంచి కాశ్మీరు వరకు రాహుల్ గాంధీ చేసిన భారత్ జోడో యాత్ర కృషి ఫలించబోతోందన్నారు. దేశ ప్రజలంతా రాహుల్ గాంధీ నాయక త్వాన్ని కోరుకుం టున్నా రని, దేశంలో ఇండి యా కూటమి అధికారంలోకి వస్తుందని గోపి ధీమా వ్యక్తం చేశారు.ఎన్నికల అనంతరం ఎన్డీఏ కూటమి ముక్కలవుతుందని ప్రజాస్వామ్య వాద పార్టీలు ఇండియా కూటమి వైపు వస్తారన్నారు.కాంగ్రెస్ పార్టీ ద్వారానే దేశ సమైక్యత దేశ అభివృద్ధి జరుగుతుందని ప్రజలు భావిస్తున్నారని ఎన్నికల ఫలితాలు కూటమికి అనుకూలంగా ఉన్నాయని కేంద్రంలో ఇండియా కూటమి ప్రభుత్వాన్ని ఏర్పాటు చేస్తుందని గోపి ఈ సందర్భంగా పేర్కొన్నారు.

## మొక్కలు నాటండి పర్యావరణాన్ని రక్షించండి: చల్లా



బాపట్ల, మేజర్‌న్యూస్: బాపట్ల లోని రామయ్య వికలాంగుల కాలనీలో వున్న దివ్యాంగులు ప్రజలతో బాపట్ల జిల్లా వైసీపీ దివ్యాంగుల విభాగం అధ్యక్షులు చల్లా రామయ్య మొక్కలు నాటిం చారు. ఈ సందర్భంగా చల్లా రామయ్య మాట్లాడు తూ ప్రజలందరూ కూడా అన్ని పట్టణాలలో గ్రామాలలో కాలనీలలో పర్యావరణ కాలుష్య నివారణ కోసం దాని రక్షణ కోసం ముక్కలు నాటి నీరు పోసి పెంచాలని కోరారు. బాపట్ల లో వున్న హైవే రోడ్డ మీద చెట్లు లేని కారణం వల్ల ప్రజలు ఎండకు ఎన్నో ఇబ్బందులు పడుతున్నారని అందుకోసం ప్రభుత్వ అధికారులు వెంటనే స్పందించి మొక్కలు నాటించి చెట్లను పెంచేలాగా చర్యలు తీసుకోవాలని విజ్ఞప్తి చేశారు. గుంజి ఏడుకొండలు, భోగిరెడ్డి శ్రీనివాసరెడ్డి, చల్లాపల్లి గోపి, షేక్ నీలిమా తదితరులు పాల్గొన్నారు.

# ఓట్ల లెక్కింపు పగడ్బందీగా చేపట్టాలి

పొరపాట్లకు తావివ్వకుండా ఓట్ల లెక్కింపు విధులను పూర్తి చేయాలి

కౌంటింగ్ సూపర్వైజర్స్, అసిస్టెంట్స్‌కు శిక్షణలో జేసీ గోపాలకృష్ణ





ఒంగోలు, మేజర్‌న్యూస్ : ఓట్ల లెక్కింపు ప్రక్రియపై ఎన్నికల కమిషన్ జారి చేసిన మార్గదర్శకాలను పూర్తిగా అవగాహన చేసుకొని ఎలాంటి పొరపాట్లకు తావివ్వకుండా ఓట్ల లెక్కింపు విధులను పూర్తి చేయాలని జాయింట్ కలెక్టర్ ఆర్. గోపాల క్రిష్ణ, కౌంటింగ్ సూపర్వైజర్స్, కౌంటింగ్ అసిస్టెంట్స్‌ను ఆదేశించారు. సార్వత్రిక ఎన్నికల సందర్భంగా శనివారం ఒంగోలు కలెక్టరేట్‌లోని స్పందన సమావేశ మందిరంలో ఎన్నికల ఓట్ల లెక్కింపు ప్రక్రియపై కౌంటింగ్ సూపర్వైజర్స్, కౌంటింగ్ అసిస్టెంట్స్‌కు నిర్వహించిన శిక్షణ కార్యక్రమంలో జాయింట్ కలెక్టర్ ఆర్.గోపాలక్రిష్ణ పాల్గొన్నారు. ఈ సందర్భంగా జాయింట్ కలెక్టర్ మాట్లాడుతూ ఓట్ల లెక్కింపు ప్రక్రియపై ఎన్నికల కమిషన్ జారి చేసిన మార్గదర్శకాలను పూర్తిగా అవగాహన చేసుకొని ఎలాంటి పొరపాటుకు కూడా తావివ్వకుండా, ప్రతీ ఒక్కరూ ఎంతో అప్రమత్తంగా ఉండి తమకు కేటాయించిన విధులను పూర్తిచేయాలని ఆదేశించారు. ఎన్నికల కమిషన్ జారిచేసిన మార్గదర్శకాలకు అనుగుణంగా ఓట్ల లెక్కింపు విధులు నిర్వర్తించాలన్నారు. ఈ శిక్షణా కార్యక్రమంలో కలెక్టరేట్ పరిపాల నాధికారి శ్రీకాంత్, ఎన్నికల విభాగం సిబ్బంది, కౌంటింగ్ సూపర్వైజర్స్, కౌంటింగ్ అసిస్టెంట్స్ పాల్గొన్నారు.

## జిల్లాకు చేరిన 1473 సర్వీస్ ఓట్లు




ఒంగోలు, మేజర్‌న్యూస్: జిల్లాకు 1473 సర్వీస్ ఓట్లు చేరాయి. జిల్లా పోస్టల్ ఓటింగ్ పార్లమెంట్ స్పెషల్ ఆఫీసర్ కె. ఝాన్సీ లక్ష్మి ఛాంబర్‌లో రాజకీయ పార్టీల ప్రతినిధుల సమక్షంలో శనివారం వచ్చిన 40 ఒంగోలు పార్లమెంట్ సంబందించిన సర్వీస్ ఓట్లు వచ్చాయి. వచ్చిన సర్వీస్ ఓట్లును రాజకీయ పార్టీల ప్రతినిధులకు చూపించి ఎన్ని వచ్చినయో లెక్కించి పోస్టల్ బ్యాలేట్ బాక్సలో వెయ్యటం జరిగింది. మొత్తం 6693 గాను 25 తేది శనివారానికి మొత్తం 1473 ఓట్లు వచ్చాయి. ఈ ప్రక్రియ జూన్ 4 తేది ఉదయం 8 వరకు రోజు వారిగా వచ్చిన సర్వీస్ ఓట్లను భద్రపారుస్తారు. ఈ కార్యక్రమంలో వైసీపీ నేత దామరాజు క్రాంతికుమార్, కాంగ్రెస్ రసూల్, బీజేపీ బసినేపల్లి రాజశేఖర్, సూర్య, తదితరులు పాల్గొన్నారు.

## ఓట్ల లెక్కింపు సిబ్బందిని నియమించిన జిల్లా ఎన్నికల అధికారి



బాపట్ల మేజర్‌న్యూస్: ఓట్ల లెక్కింపు సిబ్బందిని ఆయా నియోజకవర్గాలకు నియమిస్తూ జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ పి.రంజిత్ బాషా ర్యాండమైజేషన్ నిర్వహించారు. రిటర్నింగ్ అధికారుల సమక్షంలో ఆన్ లైన్ ద్వారా కలెక్టరేట్ నుంచి శనివారం ఆయన ర్యాండమైజేషన్ చేపట్టారు. ఆయా నియోజకవర్గాల ఓట్ల లెక్కింపు కేంద్రాలకు అధికారులు,సిబ్బందిని కేటాయించారు. ఈ కార్యక్రమంలో జిల్లా సంయుక్త కలెక్టర్ సీహెచ్ శ్రీధర్, జిల్లారెవిన్యూఅధికారి సీహెచ్.సత్తిబాబు, ఆర్వోలు పాల్గొన్నారు.



# కారు తగలపెట్టిన కేసులో రాజకీయ కోణం లేదు





వ్యక్తిగత విద్వేషాలతోనే ఘటన

ఇద్దరు వ్యక్తులు, మైనర్ బాలుడు అరెస్టు

స్వల్ప వ్యవధిలో కేసును చేధించిన పోలీసులకు అభినందనలు

మీడియాతో అడిషనల్ ఎస్పీ శ్రీధర్‌రావు

ఒంగోలు, మేజర్‌న్యూస్: సింగరాయకొండ మండలంలోని మూలగుంట పాడు గ్రామంలోని కారు తగలబెట్టిన కేసులో రాజకీయ కోణం లేదని, వ్యక్తిగత విద్వేషాలతోనే ఈ ఘటన జరిగిందని అడిషనల్ ఎస్పీ శ్రీధర్ తెలియజేశారు. శనివారం జిల్లా పోలీసు కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకర్ల సమావేశంలో ఒంగోలు డిఎస్పి యం. కిషోర్ బాబుతో కలిసి కేసుకు సంబంధించిన పూర్తి వివరాలను తెలియజేశారు. ఈ కేసుకు సంబంధించిన కనసాని ఈశ్వర్ రెడ్డి (45) విద్యానగర్ 8వ లైన్, మూలగుంటపాడు గ్రామం, సింగరాయకొండ మండలం, పాలేటి అభిషేక్ ఏ.టింకు (19) నర్సింగోలు గ్రామం, జరుగుమల్లి మండలం వాసిగి గుర్తించి అదుపులోకి తీసుకున్నారు. వారితో పాటు చట్టంతో ఘర్షణ పడిన బాలుడుని కూడా అదుపులో తీసుకున్నట్లు తెలియజేశారు. చిగురుపాటి శేషగిరి సింగరాయకొండ లారీ ఓనర్స్ అసోసియేషన్ ప్రెసిడెంట్ ఇంటి వద్ద ఇద్దరు వ్యక్తులు పాలేటి అభిషేక్, చట్టంతో ఘర్షణ పడిన బాలుడు అను వార్లు మూడు బాటిల్లలో పెట్రోలు తీసుకొని వచ్చారు. శేషగిరికి చెందిన ఏపి27సిబి9009 హుండాయ్ కారుపైన పెట్రోల్ పోసి నిప్పు అంటించారు. చుట్టుపక్కల వారు కేకలు వేయడంతో ఇద్దరు అక్కడ నుండి పారిపోయారు. ఒక స్థల వివాదంలో కనసాని ఈశ్వర్ రెడ్డికి అశోక్ మధ్య పిర్యాది శేషగిరి మధ్యవర్తిగా ఉన్నట్లు వారి మధ్య కుదిరిన ఒప్పంద పత్రాన్ని శేషగిరి వద్ద ఉంచినట్లుగా ఈశ్వర్‌రెడ్డి ఆ ఒప్పంద పత్రాన్ని శేషగిరిని అడుగుగా, అందుకు అతను నిరాకరించినట్లు తెలిసింది. వారి ఇద్దరు మధ్య మనస్పర్ధలు వచ్చి, దానిని దృష్టిలో ఉంచుకొని కనసాని ఈశ్వర్ రెడ్డి, తన దగ్గర పనిచేసే చట్టంతో ఘర్షణ పడిన బాలుడు, హైదరాబాద్ నుండి పిలిపించిన చట్టంతో ఘర్షణ పడిన బాలుడు మిత్రుడు అభిషేక్ ముగ్గురు శేషగిరి కారు తగలబెడదామని పథకం పన్ని, ఆపథకం ప్రకారం గత రాత్రి అనగా 24.05.2024న కనసాని ఈశ్వర్ రెడ్డి మూడు పెట్రోల్ బాటిల్లను తెచ్చి ఇద్దరికి ఇవ్వగా వారు బైక్ పై రాత్రి 00.45 గంటలకు శేషగిరి ఇంటికి వెళ్లి అతని కారు మీద పెట్రోల్ పోసి తగల బెట్టి పారిపోయారు. అందుకు గాను అభిషేక్‌కి, ఈశ్వర్ రెడ్డి రూ 7000 రూపాయలు ఇచ్చాడు.

**దర్యాప్తు విధానం....**

ఈ కేసుని జిల్లా ఎస్పీ సవాల్‌గా తీసుకొని కేసుని ఛేదించడానికి అడిషనల్ ఎస్పీ (క్రైమ్) యస్.వి. శ్రీధర్‌రావు, ఒంగోలు డిఎస్పీ ఆధ్వర్యంలో ప్రత్యేక బృందాలను ఏర్పాటు చేశారు. అన్ని కోణాల్లో దర్యాప్తు చేపట్టి కారు తగలబెట్టిన కేసులోని ముద్దాయిలను 25వ తేదీ మధ్యాహ్నం 2.30 గంటలకు, సింగరాయకొండ బైపాస్ రోడ్ వద్ద అరెస్ట్ చేసినట్లు తెలిపారు.

అలాగే చట్టంతో ఘర్షణ పడిన బాలుడును అదుపులోకి తీసుకుని వారి వద్ద నుండి బైకు స్వాధీనం చేసుకున్నారు. అరెస్టు చేసిన వ్యక్తులను జ్యుడీషియల్ రిమాండ్‌కు తరలిస్తున్నారు. ఈ ఘటన కేవలం వ్యక్తిగత విద్వేషాలతోనే జరిగిందని, శేషగిరిని భయభ్రాంతులకు గురిచేసి బాండ్ కాగితాన్ని తిరిగి తీసుకొనుటకు ఈ ఘటనను పాల్పడినట్లు, ఇందులో ఎలాంటి రాజకీయ కోణం లేదని స్పష్టం చేశారు.

### ఎస్పీ అభినందనలు.....

ఈ కేసును ఛేదించడంలో కీలక పాత్ర పోషించిన పోలీసు అధికార, సిబ్బందిని జిల్లా ఎస్పీ సుమిత్ సునీల్ అభినందించారు. ఒంగోలు డిఎస్పీ యం. కిషోర్ బాబు, సింగరాయకొండ సీఐ రంగనాధ్, కొండెపి సీఐ పాండురంగారావు, ఒంగోలు టూ టౌన్ సీఐ జగదీష్, సింగరాయకొండ ఎస్సై శ్రీరామ్, జరుగుమల్లి ఎస్సై వెంకటేశ్వర రావు, సిబ్బందిని ఎస్పీ ప్రత్యేకంగా అభినందించారు.

## బాలినేనిని కలిసిన బిల్లా చెన్నయ్య



ఒంగోలు, మేజర్‌న్యూస్: వైసిపి ఒంగోలు అసెంబ్లీ అభ్యర్థి బాలినేని శ్రీనివాసరెడ్డిని మాలమహానాడు రాష్ట్ర అధ్యక్షులు బిల్లా చెన్నయ్య కలిశారు. హైదరాబాద్‌లోని ఆయన నివాసంలో మర్యాదపూర్వకంగా కలిసి పుష్ప గుచ్ఛం అందజేశారు. ఈ సందర్భంగా పలు విషయాలు చర్చించుకున్నారు. ప్రజలంతా వైసిపి వైపే ఉన్నారని, భారీ మెజార్టీతో ఒంగోలులో మళ్లీ గెలుస్తారని చెన్నయ్య పేర్కొన్నారు. గెలిచి మంత్రి పదవీ చేపట్టి ఒంగోలుతో పాటు జిల్లా, రాష్ట్ర ప్రజలకు సేవలు అందించాలని బిల్లా చెన్నయ్య ఆకాంక్షించారు.